జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

రంగారెడ్డి | మంగళవారం 30 జూన్ 2026 | సంపుటి : 16 | సంచిక : 321 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA    http://www.prajajyothinews.com    Mail: prajajyothidaily@gmail.com

# మరో భూసేకరణ

## బుల్లెట్ ట్రైన్ కోసం క్షేత్రస్థాయి సర్వేలు.. వ్యవసాయ భూములకు ఎరుపు.. ఇతర భూములకు తెలుపు రంగులు

## అన్నదాత గుండెల్లో మొదలైన గుబులు

## శంషాబాద్, కందుకూరు, యాచారం, షాబాద్ మండలాల్లో భూ సేకరణ

## వరుస భూసేకరణలతో జిల్లా రైతాంగం ఉక్కిరిబిక్కిరి



సర్వే పను లు రాత్రీ పగలు నిరాటకంగా

రంగారెడ్డి : జిల్లాలో మరో భూసేకరణకు అధికారులు కసరత్తు మొదలెట్టారు. శంషాబాద్ కేంద్రంగా అమరావతి, చెన్నై, బెంగళూరుకు నడపనున్న బుల్లెట్ ట్రైన్ల కోసం అధికారులు సర్వే చేస్తుండడంతో జిల్లా రైతుల్లో మరోసారి గుబులు పట్టుకున్నది. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు ప్రకటించిన బులెట్ ట్రైన్ల కారిడార్‌ను జిల్లాలోని శంషాబాద్ పరిసరాల్లో ఉన్న ప్రభుత్వ భూమిలో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇందుకోసం పలు ప్రాంతాల్లో భూములను సేకరిస్తున్నారు. ఇప్పటికే జిల్లాలో ఫ్యూచర్‌సిటీ, పారిశ్రామిక పార్కు లు, ఫార్మాసిటీ వంటి ప్రజాఅవసరాల పేరుతో పెద్ద ఎత్తున భూములను సేకరించారు. తాజాగా, బులెట్ ట్రైన్ల మార్గం కోసం ఇప్పటికే అధికారులు ఏరియల్ సర్వే నిర్వహించారు. కాగా, ఈ సర్వే పనులను రైడ్స్ లిమిటెడ్ సంస్థకు అప్పగించగా భూసార పరీక్షల ఆధారంగా సురక్షిత మార్గాన్ని ఎంపిక చేసి దానికనుగుణంగా మార్కింగ్ చేస్తున్నారు. భారత్ ఫ్యూచర్‌సిటీ నుంచి అమరావతి, చెన్నై మార్గంలో నడపనున్న బుల్లెట్‌ట్రైన్ యాచారం మండలంలోని నందివనప ర్తి, చింతపట్ల, నల్లవెల్లి, మంతన్‌గౌరెల్లి, మాల్, తమ్మలోనిగూడ, మల్కీజ్‌గూడ, నానక్‌నగర్, కుర్మిద్ద, మేడిపల్లి తదితర గ్రామాల నుంచి నల్గొండ జిల్లాలోని మ ర్రిగూడకు వెళ్లనున్నది. అలాగే శంషాబా ద్ నుంచి బెంగళూరు వెళ్లనున్న బుల్లెట్‌ట్రైన్ శంషాబాద్, షాబాద్ మండలాల్లో ని పలు ప్రాంతాల నుంచి వెళ్లనుండడం తో ఆయా ప్రాంతాల్లో భూముల్లో సర్వే నిర్వహిస్తూ హద్దులను గుర్తిస్తున్నారు.

**పలుచోట్ల హద్దుల ఏర్పాటు..**

బుల్లెట్ ట్రైన్ల మార్గం కోసం సేకరించే భూములకోసం అధికారులు పలుచోట్ల హద్దులను ఏర్పా టు చేస్తున్నారు. వ్యవసాయ భూముల కోసం ఎరుపురంగు, ఇతర అవసరాల భూముల కోసం తెలుపురంగు మార్కులు వేస్తున్నారు. రైడ్స్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో సాగుతున్నాయి. అధికారులు సర్వే ఎందుకు చేస్తున్నారో తెలియక ఆయా గ్రామాల ప్రజలు అయోమయానికి గురవుతున్నా రు. హైస్పీడ్ బుల్లెట్ ట్రైన్ల కోసం జిల్లాలోని పలు ప్రాంతాల్లో సర్వే నిర్వహిస్తుండటంతో ఆయా గ్రామాల రైతులు, ప్రజల నుంచి వ్యతిరేకత వస్తున్నది.

**భూములు కోల్పోనున్న మండలాలివే..**

శంషాబాద్ కేంద్రంగా నడపనున్న బుల్లెట్‌ట్రైన్ల కోసం శంషాబాద్, మహేశ్వరం, కందుకూరు, యాచారం, షాబాద్, కొందుర్గు వంటి మండలాల్లో ప్రభావం ఉండనునది. ఈ మండలాల్లో ఇప్పటికే అధికారులు ఏరియల్ సర్వే పూర్తి కాగా, క్షేత్రస్థాయి సర్వేలు నిర్వహిస్తున్నారు. సర్వే పూర్తయిన తర్వాత తుది అలైన్‌మెంట్, స్టేషన్ల స్థానాలు, భూసేకరణపై క్లారిటీ రానున్నట్టు సమాచారం. ఇప్పటికే యాచా రం మండలంలోని చింతపట్ల, తక్కళ్లపల్లి, నల్లవెల్లి, మంతన్‌గౌరెల్లి తదితర గ్రామాల్లో సర్వే నిర్వహించి తెలుపు, ఎరుపు రంగులను ఆయా పాయింట్ల వద్ద ఏర్పాటు చేశారు.

# కలెక్టరేట్‌ను తాకిన ఏకో టౌన్ డంపింగ్ యార్డ్ సెగ



కలెక్టరేట్ లోకి దూసుకు వెళ్లిన ఏకో టౌన్ డంపింగ్ యార్డ్ బాధిత గ్రామాల ప్రజలు.

ఏకో టౌన్ డంపింగ్ యార్డ్ ప్రతిపాదన విరమించుకోకపోతే ఆందోళన ఉధృతం.

రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి హెచ్చరిక.

# ఇరుకు రోడ్డులో భారీ అక్రమ నిర్మాణం పట్టించుకోని సిఎంసి అధికారులు

సెక్షన్ 461-ఎ కింద సీల్ చేసిన భవనంలో కొనసాగిన నిర్మాణం

క్రిమినల్ కేసు నమోదైనా చర్యలు కరువు... వారం గడిచినా అమలుకాని డిప్యూటీ కమిషనర్ హామీ





# అమ్మ నాన్నల ఆర్థిక స్థితిగతులు మారేదెట్లా!

-నేను కన్నా కళలను నిజం చేయని పరమేశ్వరడు!

-మనస్థాపానికి గురైన గిరిజన బాలిక ఆత్మహత్యయత్నం

-భవనం పైనుండి దూకడంతో రెండు కాళ్లకు బలమైన గాయాలు

-అర్ధరాత్రి వేళ చికిత్స కోసం తరలించిన వసతి గృహ నిర్వాహకులు

-వివరాలు వెల్లడించిన రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి

# మున్సిపల్ కార్మికుల వారసత్వ ఉద్యోగాలు అమలు చేయాలి

**తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ సంఘం ప్రధాన కార్యదర్శి జైపాల్ రెడ్డి**

**రాజేంద్రనగర్, జూన్ 29 (ప్రజా జ్యోతి)** మున్సిపల్ కార్మికుల వారసత్వ ఉద్యోగాలు అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ సంఘం ప్రధాన కార్యదర్శి జైపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ కార్పొరేషన్ మరియు మున్సిపాలిటీలలో పనిచేస్తూ మరణించిన మరియు 60 సంవత్సరాలు నిండిన స్థానంలో వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం అవకాశం కల్పించాలని సోమవారం కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ కార్యాలయంలో టి.ఎస్.వి.ఎన్.శ్రీలేశ్వరరావు జాయింట్ డైరెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాప్ ఽ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ--

తెలంగాణ రాష్ట్రంలోని గతంలో విధులు నిర్వహిస్తూ, అనారోగ్యానికి గురై మరణించిన మరియు 60 సంవత్సరాలు నిండిన వయోపరిమితి మీద పడిన కార్మికుని స్థానంలో వారి కుటుంబంలో ఒకరికి వారసత్వ ఉద్యోగం అమలు చేసేందని అన్నారు.రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మునిసిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీలలో కార్మికులుగా పనిచేస్తూ మరణించిన మరియు 60 సంవత్సరాలు నిండిన వారి స్థానంలో వారసత్వ ఉద్యోగాలు అమలు చేయడం లేదన్నారు.కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులుగా పారిశుద్ధ్య మరియు వివిధ విభాగాల్లో పనిచేస్తూ మరణించిన కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని సానుకూలంగా పరిశీలించి రాష్ట్రవ్యాప్తంగా మరణించిన మరియు 60 సంవత్సరాలు నిండిన కార్మికుల స్థానంలో గత ప్రభుత్వం అమలుపరిచిన విధంగానే వారసత్వ ఉద్యోగాలు అమలు చేయాలన్నారు.

కార్మికుల అందరికీ గత ప్రభుత్వం 15 క్యాజువల్ లీవులు, 8 పండుగ సెలవులు 120 రోజులు మహిళలకు ప్రసూతి సెలవులు అమలు చేస్తామని 2016లో ఒక సర్క్యులర్ ఇవ్వడం జరిగింది. నేటికీ అమలు చేయకపోవడం మరి దారుణం.



కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకోనీ రాష్ట్రవ్యాప్తంగా కార్మికులకు అమలు చెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సంగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పి.వెంకటయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు కమతం యాదగిరి, ఎం మద్దిలేటి, రాష్ట్ర కార్యదర్శిలు. బొడ్డుపల్లి కిషన్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ను తాకిన ఏకో టౌన్ డంపింగ్ యార్డ్ సెగ

**కలెక్టరేట్ లోకి దూసుకు వెళ్లిన ఏకో టౌన్ డంపింగ్ యార్డ్ బాధిత గ్రామాల ప్రజలు.**

**ఏకో టౌన్ డంపింగ్ యార్డ్ ప్రతిపాదన విరమించుకోకపోతే ఆందోళన ఉధృతం.**

**రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి హెచ్చరిక.**





**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 29(ప్రజాజ్యోతి)** అబ్దుల్లాపూర్ మెట్టు మండలం పరిధిలోని బండ రావిరాల గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటు చేయ తలపెట్టిన ఏకో టౌన్ డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను విరమించుకోవాలంటూ బాధిత గ్రామాల ప్రజలు రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ను సోమవారం ముట్టడించారు.బండ రావిరాల గ్రామపంచాయతీ సర్పంచ్ కందికంటి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో తలపెట్టిన రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది.ఈ క్రమంలో అబ్దుల్లాపూర్ మెట్టు మండలం పరిధిలోని సుమారు 15 గ్రామాలకు చెందిన డంపింగ్ యార్డ్ బాధిత ప్రజలు భారీ సంఖ్యలో రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి చేరుకొని ఏకో టౌన్ డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా నినదీస్తూ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోకి దూసుకు వెళ్లారు. పోలీసులు తక్కువ సంఖ్యలో ఉండడంతో భారీగా చేరుకున్న మహిళలను అడ్డుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారు. ప్రజావాణి కార్యక్రమం లో ఉన్న అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డిని బయటకు వచ్చి వినతి పత్రం స్వీకరించాలని కొందరు విజ్ఞప్తి చేయగా పర్వాలేదు అని ప్రజలందరూ వచ్చి వినతి పత్రం అందజేయవచ్చునని తెలుపగా ఒక్కసారిగా మహిళలు భారీ సంఖ్యలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించే ఆవరణలోకి దూసుకు వచ్చి ఏకో టౌన్ డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను విరమించుకోవాలంటే నినాదాలు చేశారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం అనంతరం కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు,రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ బండ రావిరాలలో ఏకో టౌన్ డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు జీవో తీసుకురావడం జరిగిందన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలను తీసుకోకుండా ఏకపక్ష నిర్ణయాలతో ప్రజల జీవితాలతో చెలగాట మాడుతుందన్నారు. ఒక ప్రాజెక్టును తీసుకువచ్చే ముందు స్థానిక ప్రజలు, సర్పంచులు,నాయకుల అభిప్రాయాలను తీసుకోవలసి ఉన్న ఆ దిశగా అడుగులు వేయలేదు అన్నారు.494 ఎకరాల భూమిని గ్రామంలో హియరింగ్ ఏర్పాటు చేయకుండా జపాన్ నుండి వస్తు డంపింగ్ యార్డుకు దారాదత్తం చేశారని మండిపడ్డారు.దీని వెనుక స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల భారీ కుట్ర దాగి ఉన్నట్లు తనకు తెలిసిందన్నారు. ఇబ్రహీంపట్నం,భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గం, భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం సభ్యులు ఇంత జరుగుతున్న నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం వెనుక మతలబు ఏమిటని ప్రశ్నించారు.నిరుద్యోగ యువతకు గ్రామంలో నివసిస్తున్న ప్రజలకు ఉపాధి కల్పించే కంపెనీలను ఏర్పాటు చేయాలని, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడే డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తే సహించబోమన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు అందరూ సీఎం దగ్గరకు వెళ్లి డంపింగ్ ప్రతిపాదనను ఉపసంహరించుకునేలా చూడాలన్నారు. సమీపంలోని జవహర్ నగర్ లో 25 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ తో అక్కడి ప్రజల జీవితాలు ఎంత దుర్భరంగా మారాయో ఆలోచించుకోవాలన్నారు. రంగారెడ్డి జిల్లా ఉనికిని కోల్పోయేలా చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి చరిత్రలో హీనంగా నిలిచిపోతావని హెచ్చరించారు. అనంతరం ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి క్యామ మల్లేష్ లు మాట్లాడుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదనే హెచ్చరించారు. అనంతరం బండ రావిరాల గ్రామ సర్పంచ్ కందికంటి విజయ్ కుమార్ మాట్లాడుతూ కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి అన్ని పార్టీల సర్పంచులు ప్రజా ప్రతినిధులు వచ్చి తమ గళం వినిపించారని, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాత్రం డంపింగ్ యార్డ్ పై మౌనం వీడడం లేదని మండిపడ్డారు.కోహెడ అంతర్జాతీయ మార్కెట్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన సీఎం రేవంత్ రెడ్డికి బండ రావిరాల గ్రామంలో నెలకొన్న సమస్యను స్వీయ దృష్టికి తీసుకు వెళ్లేందుకు ఆయనకు మాట రావడం లేదన్నారు.ఇది అంతం కాదని ఆరంభం మాత్రమేనని డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను విరమించుకోకపోతే భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. ప్రజలందరూ వాస్తవాలను గమనిస్తున్నారని సమయం చూసి కర్రవాత పెడతారని హెచ్చరించారు. అనంతరం చిన్న రావిరాల గ్రామ సర్పంచ్ పబ్బతి బాలకిషన్ గౌడ్ మాట్లాడుతూ జీవో నెంబర్ 20 వచ్చిన వెంటనే అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి వినతి పత్రం అందించడం జరిగిందన్నారు. కోహెడలో సీఎం రేవంత్ రెడ్డి ప్రోగ్రాంలో ఏకో టౌన్ డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను విరమించుకోవాలని సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తూ ఫ్లకార్డులు ప్రదర్శించడం జరిగిందన్నారు.డంపింగ్ యార్డ్ ఏర్పాటు కాకుండా చర్యలు తీసుకుంటారని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పై తమకు పూర్తి విశ్వాసం ఉందని ఆయన అన్నారు.తమ పోరాటానికి మద్దతు తెలిపిన బిఆర్ఎస్ పార్టీకి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కవాడిపల్లి గ్రామ సర్పంచ్ కొలను ప్రసన్న రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఏకో టౌన్ డంపింగ్ యార్డ్ పై కలెక్టరేట్ ముట్టడికి మద్దతు తెలిపిన మంచిరెడ్డి కిషన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ 15 సంవత్సరాలు ఎమ్మెల్యే గా ఉన్న మంచిరెడ్డి కిషన్ రెడ్డి కనీసం 100 ఎకరాల్లో ఏదైనా అభివృద్ధి కార్యక్రమం చేపడితే నేడు ఈ పరిస్థితి దాపురించేది కాదన్నారు.ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కబ్జాదారుల గుప్పిట్లో 50 కోట్ల సీఎంసి బల్దియా భూమి బొబ్బ నవత రడ్డి

**శేరిలింగంపల్లి చందానగర్‌లో 4 వేల గజాల స్థలం ఆక్రమణ**

**అడ్డగోలుగా ప్రహరీ కూల్చి ఆక్రమించిన సిఎంసి అధికారుల మొద్దునిద్ర**

**తక్షణమే ఉన్నతాధికారులు స్పందించకపోతే మహిళలతో కలిసి న్యాయపోరాటం తప్పదని హెచ్చరిక**

**శేరిలింగంపల్లి,జూన్ 29 (ప్రజాజ్యోతి):** చందానగర్ మహిళమణుల అవసరాల కోసం కేటాయించిన సుమారు 50 కోట్ల విలువైన సీఎం సి భూమి కబ్జాదారుల పాలవుతున్నా మున్సిపల్ అధికారులు మొద్దునిద్ర వీడటం లేదు. కాపాడాల్సిన అధికారులే ప్రజాప్రతినిధి అండతో కబ్జాదారులకు వత్తాసు పలుకుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చందానగర్ డివిజన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ బాగోతం మున్సిపల్ అధికారుల అంతులేని నిర్లక్ష్యానికి, అధికార దుర్వినియోగానికి అద్దం పడుతోంది. సొంత భూమిని రక్షించుకోవడంలో విఫలమైన అధికారుల తీరుపై చందానగర్ మాజీ కార్పొరేటర్, న్యాయవాది బొబ్బ నవతారెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్, జోనల్ కమిషనర్,డిప్యూటీ కమిషనర్ కు,గత 2 సంవత్సరాలుగా పిర్యాదు చేస్తున్న పట్టించుకోవడం లేదు అని ఉన్నతాధికారులకు ఈ రోజు ఆమె ఘాటైన లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.చందానగర్ డివిజన్ కైలాష్ నగర్ కాలనీలోని సర్వే నెంబర్ 210లో సుమారు 4 వేల గజాల స్థలం ఉంది.దీని బహిరంగ మార్కెట్ విలువ దాదాపు రూ. 50 కోట్లు ఉంటుంది. ఈ స్థలంలో మహిళా భవనం,మోడల్ మార్కెట్, ఫంక్షన్ హాల్ నిర్మించేందుకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ 2018 (మార్చి 7న), 2019 (మే 5న) ప్రొసీడింగ్స్ (ఎల్ సి1/3076/2016) ద్వారా మున్సిపల్ కార్పొరేషన్‌కు కేటాయించారు. దీని ప్రకారం 2019లోనే కార్పొరేషన్ అధికారులు ఆ స్థలానికి ప్రహరీ గోడ నిర్మించి,గేటు కూడా ఏర్పాటు చేశారు. అయితే, కబ్జాదారులు 2022 ఆగస్టు 10న, 2024 ఫిబ్రవరి 9న దౌర్జన్యంగా ఆ ప్రహరీని కూల్చేశారు.ఇంత జరుగుతున్నా స్థానిక మున్సిపల్ అధికారులు చోద్యం చూశారే తప్ప చర్యలు తీసుకోలేదు.స్థలం ఆక్రమణకు గురవుతుండటంపై మాజీ కార్పొరేటర్ నవతారెడ్డి ఆర్టీఐ కింద దరఖాస్తు చేయగా.. అధికారులు అత్యంత బాధ్యతారాహిత్యంగా బదులిచ్చారు. అది మాది కాదు ప్రభుత్వ భూమి అని, దానికి సంబంధించిన వివరాలు తమ వద్ద లేవని తప్పుడు సమాచారం ఇచ్చారు.దీంతో ఆమె స్వయంగా కలెక్టర్ ఇచ్చిన ప్రొసీడింగ్స్ కాపీలను జతచేసి.. 2024లో అప్పటి డెప్యూటీ కమిషనర్, మున్సిపల్ కమిషనర్, జోనల్ కమిషనర్లకు ఫిర్యాదు చేశారు.2025 నవంబర్‌లో సైతం జోనల్ కమిషనర్‌కు మరోసారి వినతిపత్రం ఇచ్చారు. అయినా ఉన్నతాధికారుల్లో ఉలుకూ పలుకూ లేదు.మున్సిపల్ అధికారుల ఉదాసీనతను ఆసరాగా చేసుకున్న కొందరు, అదే స్థలంలో టీజీఎస్పీడీసీఎల్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి తెరతీశారు. దీనిపై నవతారెడ్డి ఆర్టీఐ ద్వారా విద్యుత్ శాఖను వివరణ కోరగా.. ఆ భూమికి సంబంధించి తమ వద్ద ఎలాంటి అధికారిక కేటాయింపు పత్రాలు లేవని,ప్రజాప్రతినిధుల సూచనతో నిర్మాణం చేశామని సమాధానమిచ్చారు. ఇదే విషయమై మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులను నిలదీయగా.. తాము విద్యుత్ శాఖకు హెచ్ఎంసీ యాక్ట్ యూ బై ఎస్ 635 కింద




నోటీసులు ఇచ్చామని చేతులు దులుపుకున్నారు.కోట్లాది రూపాయల భూమిని ఆక్రమించి,ఎలాంటి అనుమతులు లేకుండా స్థలంలో పత్రాలు లేకుండా నిర్మాణాలు జరుగుతుంటే నోటీసులు ఇచ్చి వదిలేయడం అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్ట.ఆధారాలతో సహా ఫిర్యాదు చేస్తున్నా జీహెచ్ఎంసీ/సీఎంసీ అధికారులు చోద్యం చూస్తున్నారు. రూ.50 కోట్ల ప్రజా ధనాన్ని కబ్జాదారులకు ధారాదత్తం చేస్తున్నారు. కలెక్టర్ ప్రొసీడింగ్స్ ప్రకారం తక్షణమే ఆ భూమిని స్వాధీనం చేసుకుని, మహిళా భవనం, ఫంక్షన్ హాల్ నిర్మించాలి. ఉన్నతాధికారులు ఇప్పటికైనా మొద్దునిద్ర వీడి తక్షణమే అక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. లేనిపక్షంలో మున్సిపల్ అధికారుల తీరును ఎండగడుతూ పెద్ద ఎత్తున మహిళ పోరాటం, న్యాయ పోరాటం చేస్తామని బొబ్బ నవతారెడ్డి హెచ్చరించారు.

# వెంకమ్మగూడలో హరితహారం దిశగా అడుగులు

**భ్రమరాంబికా మల్లికార్జున ఆలయం ఆవరణలో మొక్కల పెంపకానికి స్థల పరిశీలన గ్రామ సర్పంచ్ గొర్ల పల్లి అశోక్**



**కొత్తూర్ జూన్ 29 (ప్రజా జ్యోతి)** నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ గ్రామంలోని భ్రమరాంబికా మల్లికార్జున ఆలయం ఆవరణలో మొక్కలు నాటేందుకు అనువైన స్థలాన్ని గ్రామ సర్పంచ్ గొల్లపల్లి అశోక్ సోమవారం పరిశీలించారు. ఆలయ పరిసరాలను మరింత పచ్చదనంతో తీర్చిదిద్దే లక్ష్యంతో త్వరలో విస్తృతంగా మొక్కలు నాటనున్నట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామాన్ని హరితమయం చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ రామకృష్ణ, ఉప సర్పంచ్ వడ్డే యాదయ్య, మాజీ వార్డు సభ్యులు బుయ్యనీ వేణుగోపాల్ గౌడ్, డీజే నరసింహ, కారోబార్ సిద్దు, నాయకుడు మొగిలిగిద్ద గణేష్ గౌడ్, బండ మల్లేష్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# 'అరైవ్ అలైవ్'తో రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన

**.ఆల్వాల్ కిడ్జ్ స్కూల్‌లో ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక కార్యక్రమం: ఏసిపి శంకర్ రాజ్**



**ఆల్వాల్, జూన్ 29.(ప్రజా జ్యోతి):** రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆల్వాల్‌లోని కిడ్జ్ స్కూల్‌లో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి, ఐపీఎస్ ఆదేశాలు, ట్రాఫిక్--× డీసీపీ కె. రాహుల్ రెడ్డి, ఐపీఎస్ మార్గదర్శకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు రోడ్డు భద్రతపై పలు కీలక సూచనలు చేశారు. అతివేగంగా వాహనాలు నడపడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్ వినియోగించడం, మైనర్లు వాహనాలు నడపడం వంటి చర్యల వల్ల జరిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు.అలాగే హెల్మెట్, సీటు బెల్ట్ తప్పనిసరిగా ధరించడం, ట్రాఫిక్ సిగ్నల్లను పాటించడం, లేన్ క్రమశిక్షణను అనుసరించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని వివరించారు.చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న వారే వాహనాలు నడపాలని, మైనర్ డ్రైవింగ్ చట్టవిరుద్ధమని విద్యార్థులకు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ట్రిముల్గెర్రీ ట్రాఫిక్ ఏసీపీ జి. శంకర్ రాజు, ఆల్వాల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ జి. పవన్ కుమార్, అదనపు ఇన్‌స్పెక్టర్ పి. హరి లాల్, ఎస్ఐ కిషోర్, కిడ్జ్ స్కూల్ కరస్పాండెంట్ రవి రాజ్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.కార్యక్రమం అనంతరం విద్యార్థులు ట్రాఫిక్ నియమాలపై తమ సందేహాలను నివృత్తి చేసుకుని, ట్రాఫిక్ పోలీసుల అవగాహన కార్యక్రమాన్ని అభినందించారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమానికి విశేష స్పందన వ్యక్తం చేశారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ - 2026 అమలు సమీక్షపై వీడియో కాన్ఫరెన్స్

**-జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఐఏఎస్**

**- శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం - 052**



**శేరిలింగంపల్లి, జూన్ 29 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి అధ్యక్షతన నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌కు శేరిలింగంపల్లి ఈ ఆర్ ఓ/ జోన్ జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఐఏఎస్ హాజరయ్యారు. సమావేశంలో 052-శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ సహాయ ఎన్నికల నమోదు అధికారులు ఇతర అధికారులు పాల్గొన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్-2026 అమలును సమీక్షించడమే ఈ వీడియో కాన్ఫరెన్స్ ముఖ్య ఉద్దేశం. ఎస్ ఐ ఆర్-2026 సమర్థవంతంగా నిర్వహించేందుకు ముఖ్య ఎన్నికల అధికారి జారీ చేసిన ఆదేశాలు, మార్గదర్శకాలను సమావేశంలో వివరంగా సమీక్షించారు. అనంతరం, సంబంధిత అధికారులందరూ నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా రివిజన్ ప్రక్రియను కచ్చితంగా నిర్వహించాలని ఆదేశించారు.ఓటర్ల జాబితా సవరణలో ఖచ్చితత్వం,పారదర్శకత పాటించడంతో పాటు అన్ని కార్యకలాపాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.

# పలుమార్లు ఫిర్యాదు చేసినా స్పందించని అధికారులు

**గణేష్ ముదిరాజ్ బిజెపి నాయకులు**

**ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది?**



**శేరిలింగంపల్లి,జూన్ 29 (ప్రజాజ్యోతి):** మక్తా మహబూబ్‌పేట్‌లో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలపై పలుమార్లు ఫిర్యాదు చేసినా తెలంగాణ విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.వర్షాకాలంలో షార్ట్‌సర్క్యూట్‌లు, నిప్పురవ్వలు ఎగురుతున్నప్పటికీ ఇప్పటికీ శాశ్వత చర్యలు తీసుకోలేదు.ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడొద్దు. వెంటనే పాత తీగలను తొలగించి కొత్త కేబుళ్లు ఏర్పాటు చేయాలి.ఏదైనా ప్రమాదం జరిగితే దానికి పూర్తి బాధ్యత సంబంధిత అధికారులదేనని హెచ్చరిస్తున్నాం గుండె గణేష్ ముదిరాజ్ బిజెపి నాయకులు తెలిపారు.

# చేవెళ్ల నుండి కొడంగల్ కు 100 కార్లతో తరలి వెళ్లిన తెలంగాణ ఉద్యమకారులు



**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 29 (ప్రజాజ్యోతి)** తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేర్చడానికి 250 గజాల స్థలాన్ని కేటాయించేందుకు కమిటీని ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేవెళ్ల నుండి కొడంగల్ వరకు 100 కార్లతో భారీగా ర్యాలీతో తరలి వెళ్లడం జరిగిందని టి యు ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దుగ్గని శ్యామల తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల సేవలను గుర్తించినందుకు కృతజ్ఞతంగా సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లుగా ఆమె తెలిపారు, ఈ కార్యక్రమంలో చేవెళ్ల మహేశ్వర్ రెడ్డి, పలువురు ఉద్యమకారులు పాల్గొన్నారు.

# గూడూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ నూతన అధ్యక్షుడిగా కె.సిద్దు గౌడ్

గూడూరు యూత్ కమిటీ అధ్యక్షుడిగా ఎం.దేవేందర్

మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి,మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్ ఆధ్వర్యంలో నూతన కమిటీ

నూతన కార్యవర్గానికి ప్రత్యేక శుభాకాంక్షలు



**కొత్తూర్ జూన్ 29 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పార్టీ నాయకులకు,కార్యకర్తలకు,కృషి చేయాలని గూడూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ నూతన అధ్యక్షుడిగా కె.సిద్దు గౌడ్ అన్నారు.సోమవారం కొత్తూరు మండలంలోని గూడూరులో మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడుగా కే సిద్దు గౌడ్,ఉపాధ్యక్షుడిగా గట్టు చంద్రయ్య, కృష్ణ,గౌరవ అధ్యక్షుడిగా మోడీ శేఖర్, ప్రధాన కార్యదర్శిగా కే రాజు, కార్యదర్శి సయ్యద్ సలీం,ఎం కుమార్, సహ కార్యదర్శి చిన్న యాదయ్య,అశోక్,ప్రచార కార్యదర్శి అరవింద్ గౌడ్, కోశాధికారి మైలారం జంగయ్య, వడ్డే హనుమంతు, అలాగే యూత్ ప్రెసిడెంట్ గా దేవేందర్, వైస్ ప్రెసిడెంట్గా సతీష్, రాజు, జనరల్ సెక్రటరీగా సంపత్ జాయింట్ సెక్రటరీగా నవీన్ లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన గ్రామ కమిటీ అధ్యక్షుడు సిద్దు గౌడ్ మాట్లాడుతూ.. పార్టీ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తారని ఆయన అన్నారు. నాకు మరోసారి అవకాశం ఇచ్చినందుకు సర్పంచ్ దయానంద్ గుప్తకు, మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డికి, మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును కాపాడుకోవాలి

-- ఎక్స్ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి



**కేశంపేట జూన్ 29 (ప్రజా జ్యోతి)** ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతి అర్హుడూ తన ఓటు హక్కును కాపాడుకోవాలని ఎక్స్ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సంఘం చేపడుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ (ూ×=) కార్యక్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి తమ ఓటరు వివరాలను పరిశీలించుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రతి పౌరునికి రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన హక్కు అని అన్నారు. అర్హులైన ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగిపోకుండా అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని, రాజకీయ పక్షపాతం లేకుండా సవరణ ప్రక్రియను నిర్వహించాలని కోరారు. ప్రతి గ్రామం, వార్డు, బూత్ స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించి, వారి పేర్లు ఓటరు జాబితాలో ఉన్నాయో లేదో తప్పనిసరిగా పరిశీలించాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఓటరు జాబితాలో పేరు లేకపోయినా, వివరాల్లో తప్పులు ఉన్నా వెంటనే సంబంధిత ఎన్నికల అధికారులను సంప్రదించి సరిదిద్దుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య బలోపేతానికి ప్రతి అర్హుడి ఓటు కీలకమని, అందరూ తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి పునరుద్ఘాటించారు.

# అతడు మా ఉద్యోగి కాదు

ఏఈ కోటేశ్వరరావు

-విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం.. కరెంటు షాక్‌తో మైనర్ బాలుడు మృతి

-విద్యుత్ మరమ్మతులు చేస్తూ స్తంభంపై కుప్పకూలిన మైనర్ బాలుడు సాయి తేజ

-లైన్‌మెన్లు సాజిత్ నిర్లక్ష్యంతో నిండు ప్రాణం బలైందని ఆరోపణలు

-మీకు తెలిసే నా బిడ్డను పనిలో పెట్టుకున్నారు" అంటూ తల్లి ఆరోపణ






**షాబాద్జూన్ 29(ప్రజాజ్యోతి )** షాబాద్ మండల కేంద్రంలోని ధ్యానహిత పాఠశాల లో విద్యుత్ మరమ్మతుల పనులు నిర్వహిస్తున్న సమయంలో కరెంటు షాక్‌కు గురై మైనర్ బాలుడు సాయి తేజ స్తంభంపైనే కుప్పకూలి మృతి చెందిన సంఘటన తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ ఘటనకు లైన్‌మెన్లు , సాజిత్ నిర్లక్ష్యమే కారణమని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.ఘటనపై స్పందించిన ఏఈ కోటేశ్వరరావు, మృతుడు విద్యుత్ శాఖ ఉద్యోగి కాదని పేర్కొన్నారు. అయితే, తమ కుమారుడిని అధికారులకు తెలిసే పనిలో పెట్టుకున్నారని, ఇప్పుడు బాధ్యత నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని మృతుడి తల్లి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# "సర్" ప్రక్రియ పారదర్శకంగా సాగేలా చూడాలి"

ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్,జూన్29,(ప్రజాజ్యోతి)** భారత ఎన్నికల సంఘం చేపట్టిన "సర్" సాఫీగా సాగేలా చూడాలని ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.

ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి సోమవారం ఉప్పల్ డివిజన్ పరిధిలోని భరత్ నగర్‌లో విస్తృతంగా పర్యటించి క్షేత్ర స్థాయిలో "సర్" ప్రక్రియ తీరును పరిశీలించారు. కాలనీలలో విధులు నిర్వహిస్తున్న బూత్ స్థాయి అధికారులను (బీఎల్‌ఓలు) కలిసి 'సర్' ప్రక్రియ ఏ విధంగా జరుగుతోంది, నమోదు మార్పుల ప్రక్రియ ఎక్కడివరకు వచ్చింది, ప్రజల నుంచి ఎలాంటి స్పందన వస్తోంది అనే విషయాలను ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిజమైన ప్రతి ఓటరుకు ఈ ప్రక్రియతో అన్యాయం జరుగకుండా చూడాలని,ఎలాంటి లోపాలు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని బీఎల్‌ఓలకు సూచించారు.ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇంటింటికీ తిరుగుతున్న బూత్ స్థాయి అధికారులను (బీఎల్‌ఓ) లను కలిసి, భరత్ నగర్‌లో సర్వే ఏ విధంగా జరుగుతోందో అడిగి తెలుసుకున్నారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది సామాన్యుడికి ఉన్న అతిపెద్ద ఆయుధమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ శ్రేణులు ఈ ప్రక్రియలో పూర్తి బాధ్యతతో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు."సర్ " ప్రక్రియ ద్వారా అర్హులైన, నిజమైన ఒక్క ఓటరు పేరు కూడా పొరపాటున ఓటర్ల జాబితా నుండి తొలగిపోకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి అక్రమాలు, బోగస్ ఓట్లు లేకుండా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా "సర్ " సవరణ ప్రక్రియ జరగాలని డిమాండ్ చేశారు. ఓటర్ల సవరణ లేదా కొత్తగా నమోదు చేసుకునే ప్రక్రియలో సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారికి సులభంగా అవగాహన కల్పించేలా మన బూత్ లెవల్ ఏజెంట్లు(బిఎల్ ఏ) లు సహాయపడాలని సూచించారు,

# ఎస్ఐఆర్ ప్రక్రియ అద్భుతంగా కొనసాగుతుంది

- సాయిపేట శ్రీనివాస్



**మేడ్చల్, జూన్ 29 (ప్రజాజ్యోతి)** గుండ్లపోచంపల్లి 299 డివిజన్ పరిధిలోని అంబేద్కర్ జగ్జీవన్ రామ్ కాలనిలో ఎన్యూమరేషన్ పత్రాలను బూట్ స్థాయి అధికారులతో కలిసి సోమవారం ఇంటింటికి తిరుగుతూ ఓటర్లకు ఎన్యూమరేషన్ పత్రాలను కాంగ్రెస్ పార్టీ 299 డివిజన్ అధ్యక్షుడు సాయిపేట శ్రీనివాస్ అందజేశారు. వారితోపాటు మాజీ సర్పంచ్ బండారి నరేందర్, 299 డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కుండ భానుచందర్ ప్రభుత్వం చేపడుతున్న ఎస్ఐఆర్ పైన ఓటర్లకు అవగాహన కల్పించారు. తప్పకుండా ఎన్యూమరేషన్ పత్రాలను పూరించిన తర్వాత బిఎల్ఓ లకు అందించాలని సాయి పేట శ్రీనివాస్ సూచించారి. కార్యక్రమంలో గుండ్లపోచంపల్లి మాజీ సర్పంచ్ బండారి నరేందర్, 299 డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షుడు కుండ భానుచందర్, బుర్కాగాళ్ల శ్రీనివాస్, బిఎల్ఓ కిరణ్, ఎక్కడిగాళ్ల కృష్ణ,కొమ్ము కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# భైరంపల్లిలో రూ.12 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో శరవేగంగా అభివృద్ధి పనులు

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యం : కోగురి పురుషోత్తం రెడ్డి



**నందిగామ, జూన్ 29(ప్రజాజ్యోతి):** కొందుర్గు మండలం భైరంపల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ. 12 లక్షలతో చేపట్టనున్న నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోగురి పురుషోత్తం రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక చొరవ, నిరంతర సహకారంతోనే గ్రామాభివృద్ధికి అవసరమైన నిధులు వేగంగా మంజూరవుతున్నాయని తెలిపారు. నియోజక వర్గంలోని ప్రతి గ్రామంపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారిస్తూ, అంతర్గత రహదారుల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నారని పేర్కొన్నారు. భైరంపల్లిలో నిర్మించనున్న ఈ సీసీ రోడ్డు వల్ల గ్రామ ప్రజలకు, ముఖ్యంగా వర్షాకాలంలో ఎదురయ్యే బురద రోడ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. గ్రామాల సమగ్ర అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని వెల్లడించారు. రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేయడంలో సహకరించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు గ్రామస్తులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పేదింటి శ్రీకాంత్-యాదమ్మ, మాజీ ఎంపీటీసీ అంజిరెడ్డి, నాగులపల్లి కుమార్, శంకరయ్య, యాదగిరి, యాదయ్య, వార్డు సభ్యులు జంగీర్, కృష్ణారెడ్డి, పాపయ్య, రామరాజు, పొట్ట శివకుమార్, కమ్మరి రాజు, రమేష్, చెన్నమయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

# జులై 1న కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి టి రామకృష్ణ

- పేదలకు ఇంటి స్థలాలు -- ఇంటి పట్టాలు వెంటనే ఇవ్వాలి

- టి. రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు



**శేరిలింగంపల్లి,జూన్ 29 (ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో లక్షలాది మంది పేదలు సొంత ఇంటి స్థలం,ఇంటి పట్టా కోసం సంవత్సరాలుగా దురుచూస్తున్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది.భూమిలేని నిరుపేదలకు ఇంటి స్థలాలు కేటాయించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని రామకృష్ణ మండిపాడారు .శేరిలింగంపల్లి నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని. సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మండల తాసిల్దార్ కి ఎన్నోసార్లు వినతి పత్రాలు అర్జీలు పెట్టుకున్న పేద ప్రజలు అధికంగా ఉన్నారు.వారికి వెంటనే డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ సిపిఐ పార్టీ చలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆఫీస్ కార్యక్రమం నిర్వహిస్తుంది శేరిలింగంపల్లి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయండి.ఒకవైపు పేదలకు ఇళ్లు నిర్మించుకునేందుకు స్థలం లేదని, మరోవైపు ప్రభుత్వ భూములు కార్పొరేట్ సంస్థలకు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కట్టబెడుతున్న తీరు తీవ్రంగా ఖండించదగినది. పేదల పట్ల ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్యానికి ఇది నిదర్శనం. ఇంటి స్థలాలు -- ఇంటి పట్టాలు సాధించుకునేందుకు జులై 1న నిర్వహించే కలెక్టరేట్ ముట్టడిని ఇల్లు లేని ప్రజలు, నిరుపేదలు, కార్మికులు, రైతులు, మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలి. ప్రజల హక్కుల కోసం జరిగే ఈ పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి.ప్రభుత్వం వెంటనే అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇంటి స్థలం, ఇంటి పట్టా మంజూరు చేయాలని, ఖాళీ ప్రభుత్వ భూములను గుర్తించి పేదలకు పంపిణీ చేయాలని సిపిఐ డిమాండ్ చేస్తోంది. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉధృతమైన ప్రజా ఉద్యమాలు భూ పోరాటాలు చేపడతామని హెచ్చరిస్తున్న. టి రామకృష్ణ పేదల హక్కుల కోసం... పోరాటమే మార్గం! జులై 1 కలెక్టరేట్ ముట్టడి -- అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయండి!


# "సర్" ప్రక్రియ పారదర్శకంగా సాగేలా చూడాలి"

ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్,జూన్29,(ప్రజాజ్యోతి)** భారత ఎన్నికల సంఘం చేపట్టిన "సర్" సాఫీగా సాగేలా చూడాలని ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.

ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి సోమవారం ఉప్పల్ డివిజన్ పరిధిలోని భరత్ నగర్‌లో విస్తృతంగా పర్యటించి క్షేత్ర స్థాయిలో "సర్" ప్రక్రియ తీరును పరిశీలించారు. కాలనీలలో విధులు నిర్వహిస్తున్న బూత్ స్థాయి అధికారులను (బీఎల్‌ఓలు) కలిసి 'సర్' ప్రక్రియ ఏ విధంగా జరుగుతోంది, నమోదు మార్పుల ప్రక్రియ ఎక్కడివరకు వచ్చింది, ప్రజల నుంచి ఎలాంటి స్పందన వస్తోంది అనే విషయాలను ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిజమైన ప్రతి ఓటరుకు ఈ ప్రక్రియతో అన్యాయం జరుగకుండా చూడాలని,ఎలాంటి లోపాలు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని బీఎల్‌ఓలకు సూచించారు.ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇంటింటికీ తిరుగుతున్న బూత్ స్థాయి అధికారులను (బీఎల్‌ఓ) లను కలిసి, భరత్ నగర్‌లో సర్వే ఏ విధంగా జరుగుతోందో అడిగి తెలుసుకున్నారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది సామాన్యుడికి ఉన్న అతిపెద్ద ఆయుధమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ శ్రేణులు ఈ ప్రక్రియలో పూర్తి బాధ్యతతో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు."సర్ " ప్రక్రియ ద్వారా అర్హులైన, నిజమైన ఒక్క ఓటరు పేరు కూడా పొరపాటున ఓటర్ల జాబితా నుండి తొలగిపోకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి అక్రమాలు, బోగస్ ఓట్లు లేకుండా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా "సర్ " సవరణ ప్రక్రియ జరగాలని డిమాండ్ చేశారు. ఓటర్ల సవరణ లేదా కొత్తగా నమోదు చేసుకునే ప్రక్రియలో సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారికి సులభంగా అవగాహన కల్పించేలా మన బూత్ లెవల్ ఏజెంట్లు(బిఎల్ ఏ) లు సహాయపడాలని సూచించారు,


# ఔత్సాహిక పారిశ్రామికవేత్తులను ప్రోత్సహించేందుకు ప్రత్యేక వేదిక అవసరం

- ఏపీ పరిశ్రమల శాఖ మంత్రి టి.జి. భరత్



శేరిలింగంపల్లి,జూన్ 29 (ప్రజాజ్యోతి): ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం అందించేందుకు ఇంక్యుబేషన్ కేంద్రాలు, ఆవిష్కరణల హబ్‌లను ఏర్పాటు చేయడం అభినందనీయమని పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు.మాదాపూర్,నోవొటెల్ హోటల్ లో అఖిల భారత ఆర్య వైశ్య పారిశ్రామికవేతల ఫోరమ్ జాతీయ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారమహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పరిశ్రమ శాఖ మంత్రి టి.జి. భరత్ గుప్త ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగల, పసుపు బోర్డు ఎండి భవాని సీఎం ఓ.ఎస్.డి వేముల శ్రీనివాసులు, జీఎస్టీ కమీషనర్ సాయి కిషోర్,బీజేపీ అధికార ప్రతినిధి చికోటి ప్రవీణ్ కుమార్, టీపీసీసీ ప్రచార కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్, టీజీవోఏ అధ్యక్షులు కృష్ణ మూర్తి, రాష్ట్ర ప్రభుత్వ ఉప కార్యదర్శి లింగ మూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా అఖిల భారత ఆర్య వైశ్య పారిశ్రామికవేతల ఫోరం నూతన నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు.జాతీయ అధ్యక్షులుగా భవాని సురేష్ చారుగుండ్ల.ఉపాధ్యక్షులుగా బాలకృష్ణ ఎర్రం,ప్రధాన కార్యదర్శిగా అనిల్ కుమార్ పడకంటి, సంయుక్త కార్యదర్శిగా వంశీ నెలాంటి, కోశాధికారిగా శివ కుమార్ బొగ్గరి తో సహా 47 మంది జాతీయ కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.ఫోరమ్ పారిశ్రామిక ప్రదర్శన లోగో, బ్రోచర్ ను ఆవిష్కరించిన అనంతరం మంత్రి మాట్లాడుతూ...ఆల్ ఇండియా ఆర్య వైశ్య ఇండస్ట్రియలిస్ట్స్ ఫోరమ్ అనేది ఆర్య వైశ్య సమాజానికి చెందిన భవిష్యత్తు పారిశ్రామికవేత్తలు తయారీకి దోహదపడాలన్నారు.వ్యాపారవేత్తలను ఒకే వేదిక మీదకు తీసుకురావడం ద్వారా ఇరువైన ఫలితాలు ఉంటాయన్నారు.ఈ ఫోరమ్ పరిశ్రమలు ఏర్పాటుకు ముందుకు వచ్చే ఔత్సాహిక పరిశ్రమకు వ్యక్తులకు బలమైన గొంతుకగా ఉంటూ ఎప్పటికప్పుడు వాణిజ్య సలహాలు ఇచ్చేందుకు తోడ్పాటు అందిస్తుంది అన్నారు.భారతదేశ ఆర్థిక పురోగతికి భాగస్వాములు కావాలన్నారు.భవిష్యత్ వ్యాపార వేత్తలను తీర్చిదిద్దేందుకు పేదికి ఏర్పాటు చేసి ప్రత్యేక సెల్ నియమించాలన్నారు. ఆర్య వైశ్య సమాజానికి దాతృత్వం,సామాజిక బాధ్యత విషయంలో సుదీర్ఘమైన సంప్రదాయం ఉందన్నారు.తనకు ఆల్ ఇండియా ఆర్య వైశ్య ఇండస్ట్రియలిస్ట్స్ ఫోరమ్ సభ్యత్వం ఇవ్వాలని కోరారు., వచ్చే సంవత్సరం ఫోరమ్ నిర్వహించే పారిశ్రామిక ప్రదర్శన కు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు. ఫోరం నూతన అధ్యక్షులు భవాని సురేష్ చారుగుండ్ల మాట్లాడుతూ దేశంలోని తయారీ రంగంలో శ్రేష్ఠతను, సాంకేతిక పురోగతిని, సుస్థిర వ్యాపార వృద్ధిని సాధించడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు.

# నీట్ లీకేజీపై కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి: ఎస్ఎఫ్ఐ

చలో లోక్‌భవన్'కు ముందస్తు అరెస్టులు ప్రజాస్వామ్య విరుద్ధం

మొయినాబాద్ ఎస్ఎఫ్ఐ నాయకులు రేశ్వంత్, చరణ్ గౌడ్ అరెస్టు



**మొయినాబాద్, జూన్ 29 (ప్రజా జ్యోతి):** నీట్ పరీక్షల లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 'చలో లోక్‌భవన్' కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు పోలీసులు రాష్ట్రవ్యాప్తంగా ముందస్తు అరెస్టులకు పాల్పడటం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఎస్ఎఫ్ఐ నాయకులు మండిపడ్డారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల అధ్యక్షుడు రేశ్వంత్, మండల కార్యదర్శి చరణ్ గౌడ్‌లను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకుని మొయినాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును కాలరాస్తూ విద్యార్థి నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఎస్ఎఫ్ఐ మండల కమిటీ తీవ్రంగా ఖండించింది. నీట్ పరీక్షల లీకేజీ కారణంగా దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని పేర్కొంది. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి నైతిక బాధ్యత వహిస్తూ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది. అక్రమ అరెస్టులతో విద్యార్థుల గొంతును అణచివేయడం, విద్యార్థి ఉద్యమాలను అడ్డుకోవడం సాధ్యం కాదని ఎస్ఎఫ్ఐ నాయకులు స్పష్టం చేశారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం తమ పోరాటాన్ని మరింత ఉధృతంగా కొనసాగిస్తామని హెచ్చరించారు.

# ఏరువాక పౌర్ణమి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్న మున్సిపల్ ప్రజాప్రతినిధులు

పరిగి 16వ వార్డులో సంప్రదాయ కార్యక్రమాలు నిర్వహణ -- రైతాంగ సంస్కృతిని కాపాడుకోవాలి: రజిత వెంకటేష్



**పరిగి, జూన్ 29 (ప్రజాజ్యోతి):** ఏరువాక పౌర్ణమి సందర్భంగా పరిగి మున్సిపల్ పరిధిలోని 16వ వార్డులో సోమవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిగి మున్సిపల్ చైర్‌పర్సన్ కుడుముల రజిత వెంకటేష్, మున్సిపల్ కమిషనర్ మల్లేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయూబ్, సర్వర్ రియాజ్, షాహిద్, అబ్దుల్ రఫీ బాయ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఏరువాక పౌర్ణమి ప్రాధాన్యతను వివరించి, వ్యవసాయ ఆధారిత భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు చేరవేయాల్సిన అవసరం ఉందన్నారు. రైతుల శ్రమతోనే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొంటూ, రైతాంగానికి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.
కార్యక్రమంలో స్థానిక ప్రజలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# ఘనంగా ఏరువాక పౌర్ణమి పండుగ సంబరాలు



**దోమ జూన్ 29 (ప్రజాజ్యోతి) :** మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో ఏరువాక పౌర్ణమి (ఏరువాక పున్నమి) పండుగను గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతులు గ్రామ శివారులో ఉన్న శ్రీ శ్రీ శ్రీ గుండ్లకుంట రామలింగేశ్వర స్వామి ఆలయం కు డప్పు వాయిద్యాలతో వెళ్ళి స్వామివారి ని దర్శనం చేసుకుని వారు ముస్తాబు చేసిన ఎద్దుల బండ్లు,ట్రాక్టర్ లతో గుడి చుట్టూ ప్రదక్షిణం చేశారు. ఈ సందర్భంగా మోత్కూర్ గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,రైతులు,గ్రామ ప్రజలు,యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హత్యాయత్నం కేసులో నిందితులను తప్పించేందుకు కాంగ్రెస్ ఎత్తుగడలు

-అందరికీ ఒకే న్యాయం జరగాలి

-సిఐటియు ప్రజా సంఘాల డిమాండ్



**?పెద్దేముల్ జూన్ 29 ప్రజా జ్యోతి:-** వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండల కేంద్రంలో రాంప్రసాద్ అనే వ్యక్తిపై జరిగిన హత్యాయత్నం కేసులో ప్రధాన నిందితులను తప్పించేందు అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు కు తీవ్ర ప్రయత్నం చేస్తున్నట్లు సిఐటియు జిల్లా కార్యదర్శి కే శ్రీనివాస్,తెలంగాణ స్టేట్ మైనారిటీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ వాహబ్, ప్రజా సంఘాల నాయకులు ఆరోపించారు. ఒక నిరుపేద వ్యక్తిని అత్యంత ఘోరంగ దాడి చేసి హత్య చేయాలని చూసిన నిందితులను రక్షించేందుకు కాంగ్రెస్ నాయకులు పోలీసుల విధులకు అడ్డు తగులుతున్నారనే అనుమానం వస్తుందని గుర్తు చేశారు. ముఖ్యంగా ఈ కేసులో ప్రధాన నిందితురాలిగా ఉన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి శోభారాణిని కాపాడేందుకు కాంగ్రెస్ నేతలు పోలీసులపై ఒత్తిడి తీసుకొస్తున్నట్లు చెప్పారు. ఎట్టి పరిస్థితులను నిందితులను అరెస్టు చేసి రిమాండ్కు తరలించాలని డిమాండ్ చేశారు. నిందితులను తప్పించే కుట్రలు చేస్తే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పేదలకు ఓ న్యాయం పెద్దలకు ఓ న్యాయం అంటూ ఆవేదన వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో సిఐటియు,ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# శంకర్‌పల్లి మోడల్ స్కూల్ కళాశాలలో ప్రారంభమైన అడ్మిషన్లు: ప్రిన్సిపల్ శోభారాణి..



**శంకర్ పల్లి; జూన్ 29.( ప్రజా జ్యోతి)** శంకర్‌పల్లి పీఎం తెలంగాణ మోడల్ స్కూల్, కళాశాలలో మిగిలిన సీట్ల భర్తీ కోసం స్పాట్ అడ్మిషన్లు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శోభారాణి సోమవారం తెలిపారు. 2026-27 విద్యా సంవత్సరానికి ఖాళీగా ఉన్న ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ, బైపిసి, సిఇసి, ఏసిఈ సీట్లకు జులై 1 న స్పాట్ అడ్మిషన్లు జరుగుతాయని పేర్కొన్నారు. విద్యార్థులు బోనఫైడ్, టిసి, టెన్త్ మార్క్స్ మెమోతో కళాశాలకు రావాలని ప్రిన్సిపాల్ సూచించారు.

# వర్షాకాల ట్రాఫిక్ సమస్యల నివారణకు సమగ్ర సమావేశం

కీలక ఆదేశాలు జారీ చేసిన సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్, ఐపీఎస్



**శేరిలింగంపల్లి, జూన్ 29 (ప్రజాజ్యోతి):** వర్షాకాలంలో ట్రాఫిక్ అంతరాయాలు,వాటర్ లాగింగ్ సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ అధ్యక్షతన జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్ సి ఎస్ సి, సిఈవో నవేద్, ట్రాఫిక్ అడ్మిన్ ఏడీసీపీ నరేందర్, మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి, సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని ట్రాఫిక్ డీసీపీలు, ఏడీసీపీలు, ఏసీపీలు, ఎస్‌హెచ్‌వోలు పాల్గొన్నారు. సమావేశంలో సైబరాబాద్ సీపీ మాట్లాడుతూ... వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. నగరంలోని వాటర్ లాగింగ్ ప్రాంతాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ,సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని సమస్యలను వేగంగా పరిష్కరించాలని సూచించారు. గ్రేహౌండ్స్ మరియు ఆక్టోపస్ కు చెందిన సుమారు 150 మంది సిబ్బందిని ట్రాఫిక్ విధుల్లో పోలీస్ స్టేషన్ల వారీగా ఎలా వినియోగిస్తున్నారనే అంశంపై సమీక్ష నిర్వహించి, అవసరమైన మార్గదర్శకాలు జారీ చేశారు. జంక్షన్ల వద్ద ఫ్రీ లెఫ్ట్‌లు,యూ-టర్న్ లను అడ్డుకునే వాహనాలపై రాంగ్ రూట్లో వెళ్లే వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైన చోట ప్రత్యేక బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వాటర్ లాగింగ్ సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం సమస్యలు తలెత్తే ప్రాంతాలపై సమగ్ర మాస్టర్ డాక్యుమెంట్ సిద్ధం చేయాలని, రోడ్డు కటింగ్ పనులు చేపట్టే ముందు ట్రాఫిక్ పోలీసులతో సమన్వయం చేసుకుని ట్రాఫిక్ మళ్లింపు ప్రణాళికలను తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. విప్రో జంక్షన్, డీఎల్ఎఫ్ జంక్షన్, షాపూర్ నగర్, కూకట్‌పల్లి వై-జంక్షన్, మియాపూర్,నిజాంపేట్ ప్రాంతాల్లో జరుగుతున్న పనుల పురోగతిని సమీక్షించి,పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. రాత్రి వేళల్లో విధులు నిర్వహించే ట్రాఫిక్ సిబ్బంది తప్పనిసరిగా రిఫ్లెక్టివ్ జాకెట్లు, రెయిన్ కోట్లు ధరించాలని కమిషనర్ సూచించారు. వర్షాకాలంలో ప్రజలకు సురక్షితమైన,అంతరాయం లేని ప్రయాణాన్ని అందించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని, ట్రాఫిక్ నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని ఆయన స్పష్టం చేశారు.

# పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శేఖర్ రెడ్డి, మండల సీనియర్ నేత,మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్

ఎస్ బి పల్లి కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ అధ్యక్షుడిగా ఎమ్మె బాలరాజు



**కొత్తూర్ జూన్ 29 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి,మాజీ సర్పంచ్ మండల సీనియర్ నేత అంబటి ప్రభాకర్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని ఎస్.బి. పల్లి గ్రామంలో కార్యకర్తల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నూతన కార్యవర్గ ఎన్నికను నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో గ్రామానికి చెందిన కాంగ్రెస్ శ్రేణులు, ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఎమ్మె బాలరాజును, ఉపాధ్యక్షుడిగా దండు జంగయ్య, అంజయ్యను,వర్కింగ్ ప్రెసిడెంట్ బుడుగు విజయ్, ప్రధాన కార్యదర్శి మన్నె మల్లేష్, కార్యదర్శులు కానుగుల శ్రీనివాస్, పిల్లోని గూడెం హనుమంతు, సహాయ కార్యదర్శులు,ఏసమోని రమేష్, నరసింహ,ప్రచార కార్యదర్శులు ఎమ్మె కోటయ్య అంబటి శేఖర్, కోశాధికారిగా బడుగు బిక్షపతి,పార్టీ గ్రామ యూత్ ప్రెసిడెంట్ గా అంబటి వెంకటేష్, వైస్ ప్రెసిడెంట్ గా దాసరి సురేష్ ను కార్యకర్తలు బలపరుస్తూ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి, ప్రభాకర్ మాట్లాడుతూ.. పార్టీ నమ్ముకుని పనిచేసే ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం ఉంటుందని భరోసా ఇచ్చారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు ప్రజా సమస్యలపై పోరాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నూతన నాయకత్వం శక్తివంచన లేకుండా కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సర్పంచ్ సుమిత్ర మల్లారెడ్డి,మాజీ సర్పంచ్ ఎమ్మె వెంకటయ్య,వార్డు సభ్యులు లింగారం సంతోష సురేష్ గౌడ్, అంబటి మానస రమేష్,అంబటి నందు, దాసరి రమేష్,మాజీ కోప్షన్ సభ్యులు,కార్యకర్తలు పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

# విద్యాహక్కు చట్టాన్ని ఉల్లంగిస్తున్న పాఠశాలలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన తాళ్ళపల్లి రమేష్ గుప్తా



**మేడ్చల్, జూన్ 29 (ప్రజాజ్యోతి)** విద్య హక్కు చట్టాన్ని ఉల్లంఘిస్తూన్న పాఠశాలలను గుర్తించి ఆయా సంస్థలపై మేడ్చల్ జిల్లా విద్యాశాఖ అధికారులు పూర్తి విచారణ చేపట్టాలని కోరుతూ ఫోరం ఫర్ ఆర్టిఐ, హ్యూమన్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు తాళ్లపల్లి రమేష్ గుప్తా డిమాండ్ చేశారు. విద్యా హక్కు చట్టాన్ని ఉల్లంఘిస్తూ, విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయని సదరు పాఠశాలలను గుర్తించి పూర్తి విచారణ అనంతరం క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సోమవారం మేడ్చల్ కలెక్టరు కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఫోరం ఫర్ ఆర్.టి.ఐ, హ్యూమన్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు తాళ్లపల్లి రమేష్ గుప్తా ఫిర్యాదు చేశారు. విద్యా హక్కు చట్టం ద్వారా విద్యార్థులకు అందాల్సిన హక్కులను అమలు చేయకుండా పలు విద్యాసంస్థలు ఆర్టిఈ చట్టాన్ని ఉల్లంగిస్తున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. విద్యా హక్కు చట్టాన్ని, నిబంధనలను ఉల్లంఘించిన ఆయా పాఠశాలలను గుర్తించి క్రిమినల్ కేసులు నమోదు చేయడమే కాకుండా పాఠశాలల అనుమతులను రద్దు చేయాలని ఫిర్యాదులో కోరారు.

# సాయిబాబా నగర్ డివిజన్ ఎస్.ఆర్. నాయక్ నగర్ జనప్రియ అపార్ట్‌మెంట్స్‌లో సీసీ రోడ్ల పరిశీలించిన మేడ్చల్ జిల్లా ఫిషరీస్ చైర్మన్ శ్రీ మన్నె రాజు



**కత్బుల్లాపూర్ జూన్ 29(ప్రజాజ్యోతి)** మేడ్చల్ జిల్లా ఫిషరీస్ చైర్మన్ శ్రీ మన్నె రాజు ఈరోజు సాయిబాబా నగర్ డివిజన్ పరిధిలోని ఎస్.ఆర్. నాయక్ నగర్ జనప్రియ అపార్ట్‌మెంట్స్‌ను సందర్శించి, అక్కడి నివాసితులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా అపార్ట్‌మెంట్‌ను పూర్తిగా పరిశీలించిన శ్రీ మన్నె రాజు సీసీ రోడ్ల నిర్మాణం మరియు ఇతర మౌలిక సదుపాయాల సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రజలు తెలిపిన సమస్యలను వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా తెలియజేసి, వీలైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ భాస్కర్ రెడ్డి , జనప్రియ అపార్ట్‌మెంట్స్ ప్రెసిడెంట్, జనరల్ సెక్రటరీ, కమిటీ సభ్యులు, ఇతర ముఖ్య నాయకులు మరియు స్థానిక నివాసితులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సామాజిక సేవలకు గుర్తింపుగా రవీందర్ ముదిరాజ్‌కు 'సేవా శిరోమణి' అవార్డు ప్రదానం.. యువతకు స్ఫూర్తిదాయక సందేశాలిచ్చిన ప్రముఖులు



**కత్బుల్లాపూర్ జూన్ 29(ప్రజాజ్యోతి)** ఈ కార్యక్రమంలో రిటైర్డ్ న్యాయమూర్తి మధుసూదన్ మరియు ప్రముఖ పారిశ్రామికవేత్త చల్ల రాజశేఖర్ రెడ్డి ప్రముఖ జ్యోతిష్యులు భాగ్యలక్ష్మి రెడ్డి రిటైర్డ్ సీఐ ఎక్సైజ్ ఎండి హమీద్ పాల్గొన్నారు న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేస్తూ అనుభవమున్న పనిని ఎన్నుకొని ముందుకు సాగాలని న్యాయాన్ని గౌరవిస్తూ యువత ముందుకు సాగాలని సాయి శక్తుల ఇతరులకు సహాయ పడాలని అన్నారు ప్రముఖ పారిశ్రామికవేత్త చెల్లా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ యువత మంచి చదువులు చదువుకొని టెక్నికల్ విద్య నేర్వాలని ప్రతి మందికి ఉపాధి కల్పించే ఆలోచన ఉండాలని యోగా ఒక దినచర్యగా పాటించాలని యోగ వల్ల సర్వరోగ నివారిణి అవుతుందని యోగాన్నిపులను కొనియాడుతూ యోగ చేస్తున్నటువంటి విద్యార్థులను సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎండి హమీద్ రిటైర్డ్ ఎక్సైజ్ సిఐ మరియు ప్రముఖ జ్యోతిష్కురాలు భాగ్యలక్ష్మి పాల్గొని రవీందర్ చేస్తున్నటువంటి సామాజిక సేవను గుర్తు చేసుకుంటూ ప్లాస్టిక్ పై నిరంతరం పోరాడుతూ ప్రతి పాఠశాలకు వెళ్లి ఈత ఒక సాధన అని పిల్లలకు అవగాహన కల్పిస్తూ నీటిని పొదుపుగా వాడాలని ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత ఉండాలని అవగాహన కల్పిస్తున్నటువంటి రవీందర్ ముదిరాజ్ ని ఘనంగా సన్మానించి సేవ శిరో శిరోమణి అవార్డు అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ నాకు బాధ్యత పెరిగిందని ఇకముందు సమాజ సేవకు కొద్ది సమయం కేటాయిస్తానని అందరి సహకారం ఉంటే ఏ పనైనా సాధించవచ్చు అని ప్రతి మనిషికి పట్టుదల కసి ఉండాలని రవీందర్ ముదిరాజ్ అన్నారు..

# పదవీ విరమణ పొందిన ఆంగ్ల ఉపాధ్యాయుడు వనపర్తి శ్రీనివాస్‌కు ఘన సన్మానం



**నందిగామ, జూన్ 29(ప్రజాజ్యోతి):** జిల్లేడు చౌదరిగూడెం మండల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా సేవలందించిన గౌరవ శ్రీ వనపర్తి శ్రీనివాస్ పదవీ విరమణ సందర్భంగా నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎన్. చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమైందని అన్నారు. ఉపాధ్యాయ వృత్తి కేవలం ఉద్యోగం మాత్రమే కాకుండా ఒక పవిత్రమైన సేవ అని పేర్కొన్నారు. విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే గొప్ప బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుందని తెలిపారు. విద్యార్థులకు సబ్జెక్టు పరిజ్ఞానంతో పాటు చదవడం, రాయడం వంటి ప్రాథమిక నైపుణ్యాలను అందించడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. అలాగే విద్యార్థుల్లో నైతిక విలువలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతలను పెంపొందించి వారి వ్యక్తిత్వ వికాసానికి మార్గదర్శకులుగా నిలుస్తారని కొనియాడారు. దేశ ఆర్థికాభివృద్ధికి అవసరమైన ఉత్తమ పౌరులను తయారు చేయడంలో ఉపాధ్యాయుల సేవలు అమూల్యమని, సమాజానికి దిక్సూచిగా ఉపాధ్యాయులు నిలుస్తారని ఎన్. చంద్రశేఖర్ పేర్కొన్నారు. పదవీ విరమణ పొందిన శ్రీనివాస్ గారి సేవలను కొనియాడుతూ ఆయనకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, చౌదరిగూడెం గ్రామ సర్పంచ్ శ్వేత చంద్రబాబు, డిప్యూటీ సర్పంచ్ హాజర్ అలీ, మాజీ వైస్ ఎంపీపీ అస్త్ర బేగం యజాజ్ అలీ, సత్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శివనామస్మరణతో మారు మ్రోగిన చెందిప్ప శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయం..



**శంకర్ పల్లి; జూన్ 29. (ప్రజా జ్యోతి)** శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో వెలసిన 11 వ శతాబ్దపు మహిమగల శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో సోమవారం ఏరువాక పౌర్ణమి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, స్వామి వారికి ప్రత్యేక అభిషేకం, పూజలు చేశారు. అనంతరం కోరిన కోరికలు తీర్చే రాయి వద్ద భక్తులు బారులు తీరారు. ఆలయానికి వచ్చిన భక్తులకు అర్చకులు శివసాయి ప్రసాద్, సౌందర్య, లలిత, ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన సుమిత్ర మల్లేశం దంపతులు అన్నదానం నిర్వహించారు. భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# 99 లక్షల రూపాయలతో చిల్కానగర్,బీరప్ప గడ్డ డివిజన్ లలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**అభివృద్ధి కి మారుపేరు చిలికానగర్ ఉ బీరప్ప గడ్డ డివిజన్లు**

**ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి**

**ఉప్పల్,జూన్29,(ప్రజాజ్యోతి):** చిలుక నగర్, బీరప్ప గడ్డ డివిజన్లలో సుమారు 99 లక్షల రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ పార్టీ సీనియర్ నాయకులతో కలిసి శంకుస్థాపన చేసిన ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ౹ధర్మపురి కాలనీలో 25 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న జజ రోడ్డుకు శంకుస్థాపన ౹45 లక్షల రూపాయల వ్యయంతో ఉప్పల్ బ్యాట్మెంటన్ ఇండోర్ స్టేడియం మౌలిక వసతులకు శంకుస్థాపన ౹29 లక్షల రూపాయల వ్యయంతో చిల్కానగర్ బొడ్రాయి నుండి మరల మైసమ్మ టెంపుల్ మీదుగా సకినాల ప్రసాద్ ఇంటి వరకు సీసీ రోడ్డుకు శంకుస్థాపన, అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లో ఎంతో అభివృద్ధి చేశామని, ఉప్పల్ నియోజకవర్గం లోనే చిల్కానగర్ డివిజన్లో చేసినన్ని అభివృద్ధి పనులు ఏ డివిజన్లో జరగలేదని కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఒక ప్రణాళిక బద్ధంగా ఇటు బీరప్ప గడ్డ అటు చిల్కానగర్ డివిజన్లకు అభివృద్ధికి నిధులు సేకరించడం ఎంతో హర్షనీయమని, ఇప్పటివరకు సుమారు 80 శాతం పనులు పూర్తి చేశామని మిగతా 20 శాతం పనులు కూడా దశలవారీగా పూర్తి చేస్తానని అన్నారు,రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి సహకారంతో చిల్కానగర్, బీరప్ప గడ్డ డివిజన్లకు పెద్ద ఎత్తున నిధులు వచ్చాయని,చిలకా నగర్ నంబర్ వన్ స్థానంలో ఉండడానికి ఎమ్మెల్యే సహకారం ఎంతో ఉందని వారికి చిలుక నగర్ బీరప్ప గడ్డ డివిజన్ ప్రజల తరపున కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొక్కొండ జగన్, ముద్దం శ్రీనివాస్



యాదవ్ వీబీ నరసింహ,బాలకృష్ణ గౌడ్, జల్లి మోహన్, మాస శేఖర్, ఫారూఖ్, రవీందర్ గౌడ్, మార్క శీను, గణేష్, ఆటో బాలు, బీరప్ప గడ్డ బాలు,ఆజాద్, బంటి గౌడ్, నిదానకవి శ్రీకాంత్, ఓంకార్ సింగ్, పాపి రెడ్డి, ఒబేద్,శివ, నరేష్, రోహిత్, సుందర్, జిల్లెల్ల ప్రవీణ్,శ్రీనివాస్, ధర్మపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఉప్పల్ ఇండోర్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ సభ్యులు మొదలవారి పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అసెంట్ 1.0 ఆధ్వర్యంలో ఘనంగా స్టార్టప్, నెట్‌వర్కింగ్ ఈవెంట్

**కూకట్ పల్లి, జూన్ 29 (ప్రజా జ్యోతి) :** యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే లక్ష్యంతో అసెంట్ 1.0 సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన స్టార్టప్ , నెట్‌వర్కింగ్ ఈవెంట్ ఘన విజయాన్ని సాధించింది. ఈ కార్యక్రమానికి సుమారు 300 మంది విద్యార్థులు నమోదు చేసుకుని తమ వినూత్న స్టార్టప్ ఆలోచనలను ప్రదర్శించారు. అలాగే 20 మందికి పైగా ఇన్వెస్టర్లు హాజరై విద్యార్థుల స్టార్టప్‌లను పరిశీలించి, వారితో నెట్‌వర్కింగ్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ టాలీవుడ్ సంగీత దర్శకుడు అనూప్ రూబెన్స్ హాజరై పోటీలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన బృందాలకు బెస్ట్ స్టార్ట్ అప్ అవార్డ్స్ ను ప్రశంసాపత్రం తో పటు 20,000/- ప్రైజ్ మనీ ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత సృజనాత్మక ఆలోచనలను కార్యరూపంలోకి తీసుకువచ్చి, ఉద్యోగాలను సృష్టించే వ్యాపారవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రత్యేక అతిథిగా పాల్గొన్న తెలంగాణ ఐటి ఫోరమ్ అధ్యక్షుడు కట్ట రవికుమార్ మాట్లాడుతూ స్టార్టప్ కార్యక్రమాలను ప్రోత్సహించే దిశలో తెలంగాణ ప్రభుత్వంతో సమన్వయం చేసి భవిష్యత్తులో మరింత విస్తృత స్థాయిలో నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు. యువతలో ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ప్రభుత్వం, ప్రైవేట్ సంస్థలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా అసెంట్ వ్యవస్థాపకురాలు హంసిక దేవి మాట్లాడుతూ, “ఇది మా తొలి కార్యక్రమమే అయినప్పటికీ, హైదరాబాద్‌లో నిర్వహించిన అతిపెద్ద స్టార్టప్, నెట్‌వర్కింగ్ ఈవెంట్ ల లో ఒకటిగా నిలవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ విజయానికి కారణం అసెంట్ బృందంలోని ప్రతి ఒక్కరు తమ సమయాన్ని, శ్రమను అంకితభావంతో వెచ్చించి చేసిన కృషే. సహకారం లేకుండా ఈ స్థాయి విజయాన్ని సాధించడం సాధ్యమయ్యేది కాదు” అని అన్నారు. విద్యార్థులు, మెంటర్లు, పరిశ్రమల నిపుణులు, ఇన్వెస్టర్లు ఒకే వేదికపై




కలుసుకుని ఆలోచనలు పంచుకోవడం ఈ కార్యక్రమం ప్రత్యేకత అని తెలిపారు. భవిష్యత్తులో మరింత విస్తృత స్థాయిలో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించి యువ పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం అందిస్తామని ఆమె వెల్లడించారు.

# ఇరుకు రోడ్డులో భారీ అక్రమ నిర్మాణం పట్టించుకోని సిఎంసి అధికారులు

**సెక్షన్ 461-ఎ కింద సీల్ చేసిన భవనంలో కొనసాగిన నిర్మాణం**

**క్రిమినల్ కేసు నమోదైనా చర్యలు కరువు... వారం గడిచినా అమలుకాని డిప్యూటీ కమిషనర్ హామీ**





**శేరిలింగంపల్లి,జూన్ 29 (ప్రజాజ్యోతి):** మియాపూర్ సర్కిల్ 48 అక్రమ నిర్మాణాలను అరికట్టేందుకు చట్టం కఠిన నిబంధనలు అమల్లో ఉన్నప్పటికీ, అదే చట్టం కింద సీల్ చేసిన భవనంలోనే నిర్మాణం కొనసాగిందన్న ఆరోపణలు టౌన్‌ప్లానింగ్ వ్యవస్థ పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి.సీల్ ధిక్కరణపై బిల్డర్‌పై క్రిమినల్ కేసు నమోదైనా, టౌన్‌ప్లానింగ్ అధికారుల నుంచి కమిషనర్ వరకు, చివరకు రాష్ట్ర ప్రజావాణి వరకు ఫిర్యాదులు వెళ్లినా పరిస్థితిలో మార్పు రాలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇటీవల బాధ్యతలు చేపట్టిన మియాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రెండు రోజుల్లో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినా, వారం గడిచినా ఎలాంటి చర్యలు కనిపించకపోవడం విమర్శలకు తావిస్తోంది.

**సీల్... కేసు... అయినా కొనసాగిన నిర్మాణం**

మియాపూర్ సర్కిల్ పరిధిలోని గంగారం ప్రాంతంలో సుమారు 730 గజాల స్థలంలో స్టిల్ట్‌తో పాటు ఐదు అంతస్తుల భవనం నిర్మిస్తున్నారు. నిర్మాణంలో నిబంధనల ఉల్లంఘనలు గుర్తించిన అప్పటి జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు 2025 సెప్టెంబర్ 26న జీహెచ్ఎంసీ చట్టంలోని సెక్షన్ 461-ఎ ప్రకారం భవనాన్ని సీల్ చేసి, పనులు నిలిపివేయాలని నోటీసులు జారీ చేశారు.అయితే ఫిర్యాదుదారుల వివరాల ప్రకారం, సీలింగ్ అనంతరం కొద్ది గంటల్లోనే సీల్ తొలగించి నిర్మాణాన్ని తిరిగి ప్రారంభించారు. దీంతో సంబంధిత బిల్డర్‌పై చందానగర్ పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదైనప్పటికీ పనులు ఆగలేదని వారు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం భవనం నిర్మాణం పూర్తై గృహప్రవేశానికి సిద్ధమైన దశకు చేరిందని, ఈ నిర్మాణానికి చెల్లుబాటు అయ్యే అనుమతులు లేవని కూడా వారు పేర్కొంటున్నారు.స్థానికుల సమాచారం ప్రకారం ఈ భవనానికి చేరుకునే మార్గం కేవలం ఆరు నుంచి ఎనిమిది అడుగుల వెడల్పున్న ఇరుకు దారి మాత్రమే. అలాంటి ప్రదేశంలో సుమారు 50 కుటుంబాలు నివసించే భవనం నిర్మించడంతో అత్యవసర పరిస్థితుల్లో అగ్నిమాపక వాహనాలు, అంబులెన్స్‌లు చేరుకోవడం కూడా కష్టమవుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణ అనుమతులతో పాటు భద్రతా ప్రమాణాలను కూడా సమగ్రంగా పరిశీలించాలని వారు కోరుతున్నారు.

**ప్రజావాణి వరకు వెళ్లినా స్పందన ఏది?**

అక్రమ నిర్మాణం కొనసాగుతోందంటూ స్థానికులు పలుమార్లు టౌన్‌ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదులు చేశారు. అనంతరం అసిస్టెంట్ సిటీ ప్లానర్, డిప్యూటీ కమిషనర్, జోనల్ కమిషనర్, కమిషనర్‌కు వినతిపత్రాలు అందజేసినా స్పందన కనిపించలేదని చెబుతున్నారు. దీంతో రాష్ట్ర ప్రజావాణిని ఆశ్రయించగా, పలు పత్రికల్లో కథనాలు వెలువడినా పరిస్థితిలో మార్పు రాలేదని వాపోతున్నారు.ఈ వ్యవహారంపై ఇటీవల మియాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌ను వివరణ కోరగా, గతంలో భవనాన్ని సీల్ చేసిన విషయం వాస్తవమేనని, ఇటీవలే బాధ్యతలు స్వీకరించినందున విచారణ పూర్తి చేసి రెండు రోజుల్లో నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని వెల్లడించినట్లు సమాచారం. అయితే ఆ హామీ ఇచ్చి వారం గడిచినా సంబంధిత స్థలంలో ఎలాంటి చర్యలు కనిపించలేదని స్థానికులు పేర్కొంటున్నారు.

ఒకసారి సీల్ చేసిన భవనంలో నిర్మాణం తిరిగి ఎలా ప్రారంభమైంది? సీల్ ధిక్కరణపై క్రిమినల్ కేసు నమోదైన తర్వాత కూడా పనులు ఎందుకు కొనసాగాయి? ప్రజావాణి వరకు వెళ్లిన ఫిర్యాదులపై తీసుకున్న చర్యలేమిటి? ఇరుకు దారిలో నిర్మిస్తున్న భారీ భవనానికి భద్రతా ప్రమాణాలను ఎలా పరిశీలించారు? అనే ప్రశ్నలకు సంబంధిత అధికారులు స్పష్టమైన సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉందని స్థానికులు

# బషీరాబాద్ మండలంలో ఘనంగా ఏరువాక వేడుకలు





**బషీరాబాద్ జూన్ 29 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలంలోజీవన్గీ, మైల్వార్,ఎక్మాయి,పలు గ్రామాలలో సోమవారం ఏరువాక పౌర్ణమి వేడుకలు రైతులు సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వ్యవసాయ పనులకు శ్రీకారం చుడుతూ ఎడ్లను శుభ్రంగా అలంకరించి పూజలు నిర్వహించి వాటికి జూలార్లు కప్పి గుల్ల దగ్గర పూజలు నిర్వహించుకుని గ్రామాలలో డప్పులతో ఊరేగింపుతో కోలాటలతో డాన్సులతో కేరింతలతో లొడ్లాటలతో కర్ర విన్యాసాలతో సంతోషంగా ఏరువాక వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మంచి వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని ప్రార్థించారు. గ్రామాలలో కుటుంబ సభ్యులు రైతులు కలిసి ఆనందోత్సవాల మధ్య ఏరువాక వేడుకలను జరుపుకున్నారు ఈ వేడుకలు వ్యవసాయ సాంస్కృతికి ప్రతికంగా నిలుస్తాయని పలువురు రైతులు పేర్కొన్నారు. బషీరాబాద్ మండలంలో మైల్వార్ గ్రామంలో ఎస్ ఐ ఆర్ ప్రోగ్రాంలో పాల్గొని ఏరువాక వేడుకలో ఎడ్ల బండి పై ఎక్కిన ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి. మండలంలో పలు గ్రామాలలో ఏరువాక సందర్భంగా ప్రత్యేక పూజలు సాంప్రదాయ కార్యక్రమంలో నిర్వహించి. రైతులు ఏరువాక పండుగలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చిలుక నగర్ డివిజన్ ఓటర్ల జాబితా సవరణ లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్,జూన్29,(ప్రజాజ్యోతి)** భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (సర్ ) కార్యక్రమంను చిలుక నగర్ డివిజన్ లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా బూత్ లెవల్ అధికారులు (బి ఎల్ ఓ), బూత్ లెవల్ ఏజెంట్లు ( బి ఎల్ ఏ ) ల తో సమావేశమై కార్యక్రమం పారదర్శకంగా, నిబంధనల ప్రకారం నిర్వహించాలని సూచించారు. నిజమైన అర్హులైన ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించి ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఓటర్లందరికీ అవసరమైన సర్ ప్రక్రియకు సంబంధించిన దరఖాస్తు ఫారాలను అందజేసి, వాటిని సక్రమంగా నింపి సమయానికి సమర్పించేలా అవగాహన కల్పించాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా అధికారులు, పార్టీ ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికల సంఘం చేపట్టిన ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా భాగస్వాములు కావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ యస్ పార్టీ నాయకులు ప్రవీణ్ ముదిరాజ్, బి ఎల్ ఓ లు,బి ఎల్ ఏ లు అధికారులు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# శంకర్ పల్లి తహసిల్దార్ సురేందర్ ను కలిసిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సభ్యులు బ్యాగరి రాజు..

**శంకర్ పల్లి; జూన్ 29.( ప్రజా జ్యోతి )** రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఎస్సీ, ఎస్టి అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ రంగారెడ్డి జిల్లా సభ్యులుగా ఇటీవల బ్యాగరి రాజు నియమించబడ్డారు. జిల్లా కలెక్టర్ ఆయనకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సోమవారం శంకర్ పల్లి మండల తహసిల్దార్ సురేందర్ ను బ్యాగరి రాజు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని అందించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సురేందర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ పక్షాన నిలిచి వారి సమస్యలను తీర్చాలని బ్యాగరి రాజును కోరారు. ఈ కార్యక్రమంలో అసైన్డ్ భూముల సమితి రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శ్రీనివాస్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి తొండ యాదయ్య పాల్గొన్నారు.



# ఫిరోజ్‌గూడ నల్ల పోచమ్మ తల్లి బొడ్రాయి పండుగ తొలి వార్షికోత్సవం ఘనంగా నిర్వహణ

**భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు.. ఆలయ కమిటీ ఆహ్వానంతో హాజరైన ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి**

**బాలానగర్, జూన్ 29 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ పరిధిలోని ఫిరోజ్‌గూడలో వెలసిన శ్రీ నల్ల పోచమ్మ తల్లి బొడ్రాయి పండుగ తొలి వార్షికోత్సవం భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించి, అమ్మవారికి విశేష పూజలు, హోమాలు, మంగళహారతులు నిర్వహించగా, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఆలయ కమిటీ సభ్యుల ప్రత్యేక ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు కమిటీ సభ్యులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని, ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సమృద్ధి కలగాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడంలో ఇటువంటి దేవాలయ ఉత్సవాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రజల్లో ఐక్యత, పరస్పర సహకారం, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని ఆకాంక్షించారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా మత్స్యకారుల కమిటీ ఉపాధ్యక్షుడు, బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్ ముదిరాజ్, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు. భక్తి, సంప్రదాయం, సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిర్వహించిన ఈ తొలి వార్షికోత్సవం ఫిరోజ్‌గూడ ప్రాంతంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పి భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



# ఈఎస్ఐ హాస్పిటల్ సందర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్,జూన్29,(ప్రజాజ్యోతి)** నాచారం ఈఎస్ఐ హాస్పిటల్ సందర్శించి. వర్షాకాలం సీజన్ మొదలైంది ప్రజలకు కార్మికులకు సీజన్ వైరస్ వచ్చే అవకాశం ఎక్కువ ఉంటుందని కావున ప్రజలకు ముందు జాగ్రత్త టెస్టులు మెరుగైన వైద్యం అందించి ప్రజలు అనారోగ్యానికి గురికాకుండా చూడాలని అందులో గర్భిణీ స్త్రీ లు పారిశ్రామిక వాడల నుండి వచ్చే కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లు అటెండర్లు సకాలంలో వచ్చి రోగులకు ఎలాంటి అసౌకర్యాలు కలవకుండా వైద్యం అందించాలని సూపర్డెంట్ కు సూచనలు చేసిన ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



## ఇళ్ల స్థలాల కోసం 'చలో ఆర్డీఓ కార్యాలయం'

- జూలై 1న ధర్నాను విజయవంతం చేయాలి
- సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు కే. రామస్వామి పిలుపు



**చేవెళ్ల జూన్ 29(ప్రజా జ్యోతి):** అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, ఇళ్ల స్థలాలు లేని వారికి స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ జూలై 1న చేవెళ్ల ఆర్డీఓ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు, చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కే. రామస్వామి పిలుపునిచ్చారు. చేవెళ్ల మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో మండల పార్టీ సహాయ కార్యదర్శి ఎం.డి. మక్బూల్ అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఇళ్ల స్థలాల సాధన కోసం ఈ ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. గుడిసెలు వేసుకుని నివసిస్తున్న వారికి వెంటనే పట్టాలు ఇవ్వాలని, గతంలో పట్టాలు ఇచ్చినా స్థలాల పొజిషన్ చూపించని వారికి స్థలాలు చూపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇళ్లు లేని నిరుపేదల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. జూలై 1న ఉదయం 10 గంటలకు చేవెళ్ల ఆర్డీఓ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాకు నియోజకవర్గంలోని నాలుగు మండలాల పార్టీ నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, కార్మికులు, కర్షకులు, రైతులు, ఇళ్ల స్థలాలు లేని పేదలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. ప్రభులింగం, వడ్ల సత్యనారాయణ, జిల్లా కౌన్సిల్ సభ్యురాలు వడ్ల మంజుల తదితరులు పాల్గొన్నారు.


## 12 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ




**అల్వాల్ జూన్ 29 ప్రజా జ్యోతి** అల్వాల్ డివిజన్ పరిధిలోని 12 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయుక్తంగా నిలుస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.
మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వ సహాయం అందేలా నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు సంక్షేమ పథకాలను ప్రతి అర్హ కుటుంబానికి చేరవేయడమే తమ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ గౌడ్, యాదగిరి, మహేందర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## బంగారు మైసమ్మ అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలి

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,జూన్29,(ప్రజాజ్యోతి):** రామంతాపూర్ ఆర్టీసీ కాలనీ లోని శ్రీ బంగారు మైసమ్మ దేవాలయం 19వ వార్షికోత్సవ మహోత్సవాల్లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి ఆహ్వానం మేరకు హాజరైన ఎమ్మెల్యే, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బంగారు మైసమ్మ అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, రాష్ట్రంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఆలయాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, భక్తి భావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులుజస్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వాసవి నగర్‌లో ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పరిశీలించిన శాంతి శ్రీనివాస్ రెడ్డి



**అల్వాల్, జూన్ 29 (ప్రజాజ్యోతి)** అల్వాల్ డివిజన్ పరిధిలోని వాసవి నగర్‌లో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. కార్యక్రమం అమలు తీరును క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, సంబంధిత సిబ్బందితో మాట్లాడి పనుల పురోగతిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా శాంతి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి అర్హ లబ్ధిదారుకు ప్రభుత్వ సేవలు పారదర్శకంగా అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. అనంతరం స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ హాస్టళ్ల సమస్యలు పరిష్కరించాలి

- ప్రజావాణిలో ఆర్డీఓకు పిడిఎస్‌యూ వినతి



**చేవెళ్ల జూన్ 29(ప్రజా జ్యోతి):** చేవెళ్ల డివిజన్ పరిధిలోని సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యూ) ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యూ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఖానాపురం రాజేష్ మాట్లాడుతూ.. చేవెళ్ల డివిజన్ పరిధిలోని పోస్టుమెట్రిక్, రెసిడెన్షియల్, గురుకుల హాస్టళ్లలో తాగునీరు, మరుగుదొడ్లు, స్నానపు గదులు, గదుల కొరత వంటి సమస్యలు ఉన్నాయని తెలిపారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. చేవెళ్లలోని బీసీ పోస్టుమెట్రిక్ హాస్టల్ భవనానికి కాంపౌండ్ వాల్ లేకపోవడంతో పందులు, కుక్కలు, బయటి వ్యక్తులు లోపలికి వస్తున్నారని తెలిపారు. వెంటనే కాంపౌండ్ వాల్ నిర్మించాలని కోరారు. అదేవిధంగా చేవెళ్ల ఎస్సీ బాలికలు, బాలుర పోస్టుమెట్రిక్ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని, ఎస్సీ సంక్షేమ బాలుర వసతి గృహానికి మంజూరైన బోర్‌ను ఏర్పాటు చేసి తాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ వసతి గృహాల్లోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని పిడిఎస్‌యూ కోరింది. కార్యక్రమంలో పిడిఎస్‌యూ నాయకులు న్యాలట అశోక్, బొజ్జి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవి సింహావాహన, బలిపీఠ, ఇభర ప్రతిష్ఠా మహోత్సవశీ

ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్, జూన్ 29,(ప్రజాజ్యోతి):** చిలుక నగర్ డివిజన్ పరిధిలోని ఎస్‌బిహెచ్ కాలనీ, శ్రీ కనకదుర్గ మందిరంలో నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీ కనకదుర్గ దేవి సింహావాహన, బలిపీఠ ఇభర ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కు పూర్ణకుంభ స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేసిన ఎమ్మెల్యే, ఆలయ అభివృద్ధికి భక్తులు అందరూ సహకరించాలని కోరారు. ఈ మహోత్సవాలు ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించి, ప్రజలకు శాంతి, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు, భక్తులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించి కార్యక్రమంలో పాల్గొన్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ప్రవీణ్ ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సందీప్ బి ఆర్ యస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏళ్లుగా భూ సమస్య పరిష్కారానికి నోచుకోదా..?

మొగుళ్ళవంపు రైతు పాండురంగారెడ్డి తహసిల్దార్ కార్యాలయం వద్ద రైతు వినూత్న నిరసన
ఏళ్లుగా విసుగు చెందిన రైతు.. ఎద్దుల నాగలితో నిరసన ఎద్దులు నాగలి నిరసనతో మండల వ్యాప్తంగా సంచలనం భూ సమస్యతో రైతు సంక్షేమ పథకాలు వర్తించడం లేదు
సమస్యను పరిష్కరిస్తామన్న తహసిల్దార్ అయ్యప్ప ఇచ్చిన హామీతో నిరసన విరమించిన రైతు



**యాచారం, జూన్ 29 (ప్రజాజ్యోతి):** ఏళ్లగా తహసిల్దార్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న భూ సమస్య పరిష్కారం కాకపోవడంతో నేరుగా ఎద్దులు, నాగలితో నిరసనకు దిగినట్లు మొగుళ్ళవంపుకు చెందిన రైతు పాండురంగారెడ్డి చెప్పారు. సోమవారం తన భూ సమస్యను పరిష్కరించడం లేదంటూ తహసిల్దార్ కార్యాలయం వద్ద వినూత్నంగా నాగలి ఎద్దులతో పాండురంగారెడ్డి వ్యక్తం చేసిన నిరసన మండలం వ్యాప్తంగా సంచలనం అయ్యింది. పాండురంగారెడ్డి 98 సర్వే నెంబర్ లో తన అన్నదమ్ములతో కలసి16 ఎకరాల 20 గుంటల భూమి ఉందని ఇందులో 12 ఎకరాలు విక్రయించగా తన భాగానికి రావాల్సిన 3 ఎకరాలకు పట్టా పాస్ పాస్ పుస్తకం ఇచ్చి తద్వారా ఆన్లైన్లో నమోదు చేయాలని ఏళ్లుగా అధికారుల చుట్టూ ఎంతగా తిరిగినా నిర్లక్ష్యం వహిస్తూ పట్టించుకోకపోగా వీళ్లుగా భూ సమస్య పరిష్కారానికి నోచుకోదా..? అని ప్రశ్నించారు. తిరిగి తిరిగి విసిగిపోయానని అధికారుల నిర్లక్ష్యాన్ని మేల్కొల్పేందుకే ఈ వినూత్న నిరసన చేపట్టామన్నారు. మరోవైపు భూ సమస్య పరిష్కారం కాకపోవడంతో రైతు సంక్షేమ పథకాల లబ్ధి వర్తించడం లేదని వాపోయారు. విషయాన్ని అధికారులు స్వయంగా పరిశీలించి సమస్యను పరిష్కరించాలని కోరారు. స్పందించిన తహసిల్దార్ మాట్లాడుతూ. సమస్య ఏమిటో దరఖాస్తు ఇవ్వాలని తద్వారా సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీతో రైతు నిరసనను విరమించారు.

## వైద్య శిరోమణి అవార్డు-26కు డా.బి.రవీందర్ నాయక్ ఎంపిక



**హైదరాబాద్, జూన్ 29 (ప్రజా జ్యోతి) :** ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించడంలో చేసిన కృషిని గుర్తించి జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ డా.బి.రవీందర్ నాయక్‌ను ప్రతిష్ఠాత్మక 'వైద్య శిరోమణి అవార్డు-2026'కు ఎంపిక చేసినట్లు తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డా.రాజ్ నారాయణ ముదిరాజ్ తెలిపారు. రాష్ట్రం నుంచి ఒక్కరికి మాత్రమే ప్రదానం చేసే ఈ అవార్డును జూలై 1న కోటి లోని డైరెక్టర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కార్యాలయంలో అందజేయనున్నట్లు పేర్కొన్నారు. గత 35 ఏళ్ళుగా రోగరహిత సమాజ నిర్మాణం, నిరుపేదల ఆరోగ్య పరిరక్షణ కోసం రవీందర్ నాయక్ అనేక అవగాహన శిబిరాలు, ర్యాలీలు, సదస్సులు నిర్వహించి విశేష సేవలందించారని తెలిపారు. వరంగల్, ఖమ్మం జిల్లాల గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందించిన ఆయన ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ డైరెక్టర్‌గా సేవలు అందిస్తున్నారని తెలిపారు. రవీందర్ నాయక్ ఉస్మానియా వైద్య కళాశాల నుంచి ఎంబీబీఎస్, డీసీహెచ్ పూర్తి చేశారని తెలిపారు.

## మూసివేసిన నాగదేవత టెంపుల్ ప్రభుత్వ పాఠశాల పునఃప్రారంభం

బడిబాట ప్రత్యేక చర్యలతో మళ్లీ అందుబాటులోకి ప్రభుత్వ విద్య -- ఇప్పటికే 10 మందికి పైగా కొత్త ప్రవేశాలు



**బోయిన్ పల్లి, జూన్ 29.(ప్రజా జ్యోతి):** తిరుమలగిరి మండల పరిధిలోని నాగదేవత టెంపుల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఈ విద్యా సంవత్సరంలో తిరిగి పునఃప్రారంభమైంది. హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పాఠశాలను తిరిగి ప్రారంభించినట్లు తిరుమలగిరి మండల డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ విక్రమాదిత్య తెలిపారు.గతంలో విద్యార్థుల నమోదు లేకపోవడంతో సుమారు మూడు సంవత్సరాల క్రితం మూతపడిన ఈ పాఠశాలను బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక చర్యలు తీసుకుని ఇద్దరు ఉపాధ్యాయులను నియమించి తిరిగి ప్రారంభించారు. పాఠశాల ప్రారంభోత్సవం అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ చేశారు.ప్రస్తుతం పాఠశాలకు మంచి స్పందన లభిస్తుండగా, ఇప్పటికే పదికి పైగా కొత్త విద్యార్థులు ప్రవేశాలు పొందినట్లు అధికారులు తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని ప్రవేశాలు నమోదవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. పేద, వెనుకబడిన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన ప్రభుత్వ విద్యను వారి నివాస ప్రాంతానికే చేరువ చేయాలనే లక్ష్యంతో పాఠశాలను పునఃప్రారంభించినట్లు విక్రమాదిత్య పేర్కొన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ విద్యార్థులకు పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకుంటూ, వారి సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారమే లక్ష్యం

- ఆర్డీవో పార్థసింహారెడ్డి
- చేవెళ్ల ప్రజావాణిలో 10 ఫిర్యాదులు



**చేవెళ్ల జూన్ 29(ప్రజా జ్యోతి):** ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని చేవెళ్ల ఆర్డీవో పార్థసింహారెడ్డి తెలిపారు. చేవెళ్ల ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు.
ఈ సందర్భంగా మొత్తం 10 ఫిర్యాదులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఇందులో రెవెన్యూ శాఖకు సంబంధించినవి 3, పెన్షన్‌కు సంబంధించినవి 6, విద్యుత్ శాఖకు సంబంధించిన 1 ఫిర్యాదు ఉన్నట్లు వెల్లడించారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి సమస్యను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీవో పార్థసింహారెడ్డి సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని మరింత అభివృద్ధి చేస్తాం

మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి,మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్
మక్తగూడ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ నూతన అధ్యక్షుడిగా దయ్యాల మల్లేష్
మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి,మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్ ఆధ్వర్యంలో నూతన కమిటీ
నూతన కార్యవర్గానికి ప్రత్యేక శుభాకాంక్షలు



**కొత్తూర్ జూన్ 29 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ పార్టీని మండలంలో మరింత అభివృద్ధి చేస్తానని మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి,మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్ అన్నారు.సోమవారం కొత్తూరు మండలంలోని మత్తగూడలో మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మక్తగూడ కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ అధ్యక్షుడు దయ్యాల మల్లేష్,ఉపాధ్యక్షుడు సతీష్ గౌడ్,గౌరవ అధ్యక్షుడు ఖయ్యూం, సెక్రటరీ కాట్న పాండయ్య,వడ్డే బాబు,జనరల్ సెక్రెటరీ రవి నాయక్,అసిస్టెంట్ సెక్రటరీ కాట్న జగదీశ్వర్,కే రమేష్, అడ్వాన్స్ సెక్రెటరీ నందమయ్య,కోశాధికారి ఆవుసుల శ్రీను లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన గ్రామ కమిటీ అధ్యక్షుడు దయ్యాల మల్లేష్ మాట్లాడుతూ..తనకు గ్రామ అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి,మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్, స్థానిక నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఎలాంటి భేదాభిప్రాయాలకు తావులేకుండా ప్రతి కార్యకర్తను సమానంగా గౌరవిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఎస్.కె కాజా అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోకుల శ్రీరాములు,మాజీ సర్పంచ్ రాందాస్ నాయక్, మండల్ ఓబీసీ సెల్ అధ్యక్షుడు వడ్డే శేఖర్,శ్రీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక సందేశాలతో కూడిన సాంస్కృతిక కార్యక్రమాలను ప్రోత్సహించాలి

. సెయింట్ పీటర్స్ హైస్కూల్‌లో మండల స్థాయి పోటీలు
. విజేతలకు ప్రశంసాపత్రాలు, బహుమతుల ప్రదానం



**బోయినపల్లి, జూన్ 29 (ప్రజాజ్యోతి):** పాఠశాలల్లో ఆధ్యాత్మిక సందేశాలతో కూడిన సాంస్కృతిక కార్యక్రమాలను ప్రోత్సహించే దిశగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కృషి చేయాలని ప్రముఖ విద్యావేత్త డాక్టర్ విన్సెంట్ ఆరోగ్యనాథం అన్నారు.బోయినపల్లి సీతారాంపురంలోని సెయింట్ పీటర్స్ హైస్కూల్‌లో మండల స్థాయి సీబీఎస్ఈ పాఠశాలల విద్యార్థులకు విభిన్న సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక అంశాలపై వ్యాసరచన, సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ విన్సెంట్ ఆరోగ్యనాథం, సెయింట్ పీటర్స్ విద్యాలయ అధిపతి బాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్యాత్మిక సందేశాలతో కూడిన సాంస్కృతిక కార్యక్రమాలు సమాజంలో నైతిక విలువలు, మానసిక ప్రశాంతత, సాంస్కృతిక వారసత్వాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమాలను ప్రోత్సహించడం ద్వారా మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు చేరవేయవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అల్ఫోన్స్ రెడ్డి, డైరెక్టర్ అరుణ రెడ్డి, ప్రిన్సిపాల్ సువర్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు

# వాంబే కాలనీలో వెలుగులు నింపిన కాంగ్రెస్ నేత మల్లికార్జున్

**అల్వాల్, జూన్ 29 (ప్రజాజ్యోతి)** అల్వాల్ మల్కాజిగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సామాజిక కార్యకర్త తుడిమెళ్ల మల్లికార్జున్ నిరంతర కృషి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సహకారంతో కౌకూర్‌లోని వాంబే కాలనీలో 42 నూతన వీధి దీపాలను ఎంఎంసీ విద్యుత్ శాఖ ఏర్పాటు చేసింది. దీంతో ఎన్నో సంవత్సరాలుగా చీకట్లోనే జీవనం సాగిస్తున్న పేద కుటుంబాలకు వెలుగులు ప్రసరించాయి. టీడీపీ, బీజేపీ ప్రభుత్వాల హయాంలో నిర్మితమైన ఈ వాంబే కాలనీలో అత్యంత నిరుపేదలు, దారిద్ర్య రేఖకు దిగువన జీవిస్తున్న కుటుంబాలు నివసిస్తున్నప్పటికీ, ఇంతకాలం వీధి దీపాల వంటి కనీస సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన తుడిమెళ్ల మల్లికార్జున్ కృషితో 42 నూతన వీధి దీపాల ఏర్పాటు పూర్తయింది.



ఈ సందర్భంగా తుడిమెళ్ల మల్లికార్జున్ మాట్లాడుతూ, ఎంఎంసీ ఏర్పాటైన తర్వాత ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ మల్కాజిగిరి జోన్ పరిధిలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్, ఐఏఎస్ సహకారంతో మౌలిక వసతుల అభివృద్ధి మరింత వేగవంతమైందని పేర్కొంటూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయడంలో విశేష సహకారం అందించిన ఎంఎంసీ మల్కాజిగిరి జోన్ విద్యుత్ శాఖ డీఈ శ్రీమతి కవితకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాంబే కాలనీ అధ్యక్షుడు చందు, శ్రీకాంత్, కోటి చారి, ముజమ్మిల్ ఖాన్, రాజ్‌కుమార్, సందీప్, రాజు, ఎల్లయ్య, కిషోర్, యాదగిరి, రమేష్, కిరణ్, లావణ్య, రాధిక, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు. స్థానికులు వీధి దీపాల ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేస్తూ తుడిమెళ్ల మల్లికార్జున్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# హిమాయత్‌నగర్ 60 గజాల స్థలాల పోరాటానికి టీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు

**2007లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలి**

**19 ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేదలకు వెంటనే పట్టాలు పంపిణీ చేయాలి**

**స్థలాలు చూపించి గృహ హక్కు కల్పించాలని ప్రభుత్వానికి హెచ్చరిక**

**రిలే నిరాహార దీక్ష 4 వ రోజుకు టీఆర్ఎస్ నాయకుల సంఘీభావం**

**మొయినాబాద్ :జూన్ 29 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ హిమాయత్‌నగర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో 60 గజాల ఇంటి స్థలాల కోసం కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష నాలుగో రోజుకు టీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. సభాధ్యక్షులు కట్టమీద శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో టీఆర్ఎస్ చేవెళ్ల నియోజకవర్గం నాయకులు బేగరి రాజు, జిల్లా నాయకులు కుమ్మరి శివశంకర్, మున్సిపాలిటీ అధ్యక్షులు యండి అన్వార్ ఖాన్ పాల్గొని ఉద్యమానికి సంఘీభావం తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 2007లో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు 60 గజాల ఇంటి స్థలాలు మంజూరు చేసినప్పటికీ, ఇప్పటికీ పట్టాలు అందకపోవడం బాధాకరమన్నారు. ఆనాడు పట్టాలిచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వమే నేడు వాటిని లాక్కునే పరిస్థితి తీసుకువచ్చిందని విమర్శించారు. 19 ఏళ్లుగా పేద కుటుంబాలు న్యాయం కోసం ఎదురుచూస్తున్నాయని, ఇకపై ఆలస్యం చేయకుండా వెంటనే పట్టాలు పంపిణీ చేసి స్థలాలు చూపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గృహ స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు గౌరవప్రదమైన జీవనం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. శాంతియుతంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో సాగుతున్న ఈ ఉద్యమానికి ప్రజలందరూ మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పట్టాలు అందించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం



చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో షేక్ మహ్మద్ నూర్ భాయ్, తెలంగాణ జాగృతి మండల అధ్యక్షులు నాగేష్, ఏనుగుల సంజీవరెడ్డి, బొక్క సురేందర్ రెడ్డి, టీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు ప్రవీణ్, బొక్క రవీందర్ రెడ్డి, కావాలి శ్రీనివాస్ ముదిరాజ్, దర్శన్ గౌడ్, యండి యూనుస్, ప్రభాకర్, గాండ్ల సంతోష్ కుమార్, సంజయ్ రెడ్డి ,టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# అమ్మ నాన్నల ఆర్థిక స్థితిగతులు మారేదెట్లా!

**-నేను కన్నా కళలను నిజం చేయని పరమేశ్వరుడు!**

**-మనస్థాపానికి గురైన గిరిజన బాలిక ఆత్మహత్యయత్నం**

**-భవనం పైనుండి దూకడంతో రెండు కాళ్లకు బలమైన గాయాలు**

**-అర్ధరాత్రి వేళ చికిత్స కోసం తరలించిన వసతి గృహ నిర్వాహకులు**

**-వివరాలు వెల్లడించిన రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి**

**తాండూరు జూన్ 29 ప్రజా జ్యోతి :-** అమ్మనాన్నల ఆర్థిక స్థితిగతులు మారేదెట్లా తాను కన్న కలలన్నీ నిజం చేయలేని పరమేశ్వరుడు అంటూ తీవ్ర మనస్తవానికి గురైన ఓ గిరిజన బాలిక ఆత్మహత్యయత్నానికి పాల్పడింది. తాండూరు రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి,స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ జిల్లా దారుర్ మండలం మైలారం తాండకు చెందిన పరమేశ్వరి అనే బాలిక తాండూర్ మండలం జినుగుర్తి గ్రామ సమీపంలోని గిరిజన సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో ఎంపీసీ విభాగంలో 2026-2027 విద్యా సంవత్సరంలో ఇంటర్ సెకండియర్ చదువుతున్నది. అయితే రోజు తన తల్లిదండ్రుల బాగోగుల పైన ఆలోచిస్తూ కుటుంబ



ఆర్థిక స్థితిగతులు బాగుపడాలని ఎన్ని సార్లు దేవుడికి విన్నవించిన కనికరించకపోవడం తన కలలు నిజం కావని భావించిన ఆ బాలిక ఆత్మహత్య చేసుకోవడమే సరైన మార్గమని నిర్ణయించుకున్నట్లు బాలిక ఇచ్చిన వాగ్మూలం ప్రకారం తెలుస్తుందన్నట్లు చెప్పారు. ఆదివారం రాత్రి తోటి విద్యార్థులతో కలిసి సరదాగా సంతోషంగా గడిపిన ఆ బాలిక మనసులో ఉన్న ఆ విషయాన్ని బయటికి రాకుండా లో లోన కుమిలిపోతూ చివరిసారిగా మీతో గోరింటాకు పెట్టుకుందాం అంటూ తోటి స్నేహితులతొ ఉన్నట్లు బాలిక రాసిన సూసైడ్ నోటు ద్వారా వెల్లడించారు. ఇందులో ముఖ్యంగా తన చావుకు ఎవరు కూడా కారణం కాదని పోలీసులకు దండం పెడుతున్నాను మా ఉపాధ్యాయులకు గాని మరెవరికి గాని ఎలాంటి సంబంధం లేదు అని కరకండిగా తెలియజేస్తూ ఎర్రటి పెన్నుతో లేఖ రాసినట్లు పోలీసులు వివరించారు. చివరిసారిగా తన ప్రాణ స్నేహితురాలు అయినా స్వప్న ప్రియ ను గుర్తు చేసుకుంటూ అమ్మ నాన్నలకు ఉన్న ఆర్థిక భారం అధిగమించ లేనిదని తాను కన్నా కళలు ఇప్పట్లో నిజం కావని ఎన్ని దేవుళ్లకు ప్రాదేయపడిన ఫలితం లేదని తెలియజేసినట్లు చెప్పారు. ఆదివారం అర్ధరాత్రి అందరూ గాడ నిద్రలో ఉండగా సుమారు 12 గంటల 15 నిమిషాల ప్రాంతంలో ఓ ఇద్దరు బాలికలు వాష్ రూమ్ కోసం అని బయటికి వచ్చిన సమయంలో పెద్ద శబ్దం రావడంతో ఏం జరిగిందని చూసేలోపు ఆ బాలిక కింద దూకినట్లు చెప్పారు. అప్పటికే తీవ్ర గాయాలతో రెండు కాళ్ల విరిగిపోవడంతో పాటు నడుములకు బలమైన గాయం కావడంతో తనను రక్షించండి రక్షించండి అంటూ కేకలు వేసినట్లు చెప్పారు. విషయం తెలుసుకున్న రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి ఘటన స్థలానికి చేరుకొని బాలిక ఆత్మహత్యకు గల కారణాలను తెలుసుకున్నట్లు చెప్పారు. అక్కడి విద్యార్థులతో పాటు ఉపాధ్యాయ బృందం ద్వారా తెలుసుకున్న సమాచారం ప్రకారం పోలీసుల విచారణలో బాలిక ఆత్మహత్యకు ఎలాంటి అనుమానాలు లేవని ఎవరిపైనా కూడా ఏ విధమైన అనుమానం లేదని భావిస్తూ ఇందులో ఎవరి ప్రమేయం కూడా లేదని నిర్ధారించినట్లు పోలీసులు చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేయనున్నట్లు వివరించారు . ఆత్మహత్యకు పాల్పడిన బాలికకు మెరుగైన వైద్యం అందించాలి తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తాండూరు మండలం జినుగుర్తి గ్రామ సమీపంలోని గిరిజన బాలికల గురుకుల విద్యాలయంలో ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించిన బాలిక మహేశ్వరికి మెరుగైన వైద్యం అందించడంతో పాటు సీఎం సహాయనిధి ద్వారా కూడా ఆర్థిక సహాయం చేసేందుకు చర్యలు తీసుకుంటారని హామీ ఇచ్చినట్లు చెప్పారు.

# పార్టీలకు అతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేద్దాం

**ఆధ్యాత్మికత, అభివృద్ధి రెండూ సమాంతరంగా సాగాలి**


**హనుమాన్ దేవాలయ కమిటీ చైర్మన్ గా ఉప్పరి కుమార్ బాధ్యతలు**

**ప్రమాణస్వీకారం చేయించిన దేవాదాయ శాఖ అధికారులు**

**నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు చెప్పిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**

**తాండూరు జూన్ 29 ప్రజా జ్యోతి :-** తాండూరు మండలం నారాయణపూర్ గ్రామంలోని హనుమాన్ దేవాలయం కమిటీ నూతన చైర్మన్ గా ఉప్పరి కుమార్, పాలకవర్గం ప్రమాణస్వీకార మహోత్సవ కార్యక్రమం దేవదాయ శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొని నూతన చైర్మన్ తో పాటు పాలకవర్గానికి శుభాకాంక్షలు చెప్పారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాలయాలు



గ్రామాల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడమే కాకుండా సామాజిక ఐక్యతకు కేంద్రబిందువులుగా నిలుస్తాయని తెలిపారు. గ్రామంలో మౌలిక వసతులు, రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి అభివృద్ధి పనులతో పాటు దేవస్థానాల అభివృద్ధికి కూడ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. గ్రామాన్ని ఆధ్యాత్మికంగా, సామాజికంగా, అభివృద్ధి దిశగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమన్నారు. అలాగే ఎన్నికల కమిషన్ చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్ ) ఓటరు జాబితా సవరణ ప్రక్రియను మరింత పారదర్శకంగా నిర్వహించేందుకు సంబంధిత



అధికారుల ద్వారా ఎన్యూమరేషన్ ఫారాలు ఓటర్లకు పంపిణీ చేసే కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని బూత్ నంబర్ 100,101లలో ఎమ్మెల్యే స్వయంగా ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పట్లోళ్ల నర్సింలు, సర్ నియోజకవర్గ కన్వీనర్ పురుషోత్తం రావు, స్థానిక సర్పంచ్ అమృతమ్మ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజ్‌కుమార్, డీసీసీబీ మాజీ వైస్ చైర్మన్ రవి గౌడ్ ,ఉప్పరి రాజు అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# నేరాల అదుపులో రికార్డుల ప్రక్రియ అత్యంత కీలకం

**ఫ్యూచర్ సిటీ కమిషనర్ తరుణ్ జోషి**

**పిఎస్ లో ఆకస్మిక తనిఖీలు, రికార్డుల పరిశీలన**

**యాచారం, జూన్ 29 (ప్రజాజ్యోతి):** నేరాల నియంత్రణలోనూ, శాంతిభద్రతల పరిరక్షణలోనూ రికార్డుల నిర్వహణ ప్రక్రియ అత్యంత కీలకమని ఫ్యూచర్ సిటీ కమిషనర్ తరుణ్ జోషి చెప్పారు. సోమవారం యాచారం పోలీస్ స్టేషన్ ను కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. సామాన్య ప్రజలకు సంబంధించి



నమోదవుతున్న కేసుల రికార్డులు అందుబాటులో ఉంచాలన్నారు. పిఎస్ లో నమోదు చేసే ఇతర రికార్డులు నిర్వహణ సిబ్బంది పనితీరును మెరుగుపరచడానికి దోహదపడుతుందన్నారు. అనంతరం కమిషనర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. కార్యక్రమంలో మహేశ్వరం జోన్ డిసిపి నారాయణరెడ్డి, ఇబ్రహీంపట్నం ఏసిపి కేపీ రాజు, సిఐ నందీశ్వర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు మెను ప్రకారం భోజనం అందించాలి

**కేజీబీవీలో ఆకస్మిక తనిఖీ చేసిన తహసిల్దార్**





**ధారూర్, జూన్ 29( ప్రజా జ్యోతి):** మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ని ఏం.పి.డి.ఓ నర్సింలుతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలిస్తూ పలు సూచనలు చేశారు. విద్య బోధన, భోజన సదుపాయం ఇతర మౌలిక వసతులు ఎలా ఉన్నాయి? ఏమైనా ఇబ్బందులు ఉన్నాయనే విషయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు మెనూ ప్రకారం రుచి, శుచి గల ఆహారాన్ని అందించాలన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని, ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఏం.ఈ.ఓ చెన్నయ్య, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు సొంతింటి కళ సాకారం

**-ఇందిరమ్మ ఇండ్ల నూతన గృహం ప్రారంభించిన ఎమ్మెల్యే**

**-రైతులతో కలిసి ఏరువాక పౌర్ణమి సంబరాలలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**

**తాండూరు జూన్ 29 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన మంతట్టి నర్సమ్మ, అశోక్, స్వప్న,కృష్ణ ,ఉరేడి యాదప్పలు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొని గృహ ప్రవేశ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం లబ్ధిదారులకు శుభాకాంక్షలు



చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటి కలను సాకారం చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యం మన్నారు.ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు.

ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు గౌరవప్రదమైన జీవనం గడపడానికి ఇలాంటి సంక్షేమ పథకాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో అనేక కుటుంబాలు శాశ్వత నివాస సౌకర్యాన్ని పొందుతున్నాయని, భవిష్యత్తులో కూడా ప్రజా సంక్షేమం కోసం మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా సోమవారం జరిగిన ఏరువాక పౌర్ణమిని పురస్కరించుకొని రైతులతో కలిసి ఎడ్ల బండి ఊరేగింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అమృతమ్మ , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజ్ కుమార్, సీనియర్ నాయకుడు జనార్ధన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉదయ భాస్కర్ రెడ్డి, స్థానిక యువ నాయకుడు రాజు, గ్రామ ఉప సర్పంచ్ , వార్డ్ మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, లబ్ధిదారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం

**పానాది రోడ్డు పనులు ప్రారంభం**

**సర్పంచ్ శశికళ మధు**

**బషీరాబాద్ జూన్ 29 ప్రజా జ్యోతి** ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుందామని ఎక్మాయి గ్రామ సర్పంచ్ శశికళ మధు అన్నారు. గ్రామం నుంచి పొలాలకు వెళ్లాలంటే ఇబ్బందిగా ఉండేది ఇట్టి పానాది రోడ్డుకు 20 లక్షల నిధులు తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి మంజూరు చేసినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు అని తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్



మాట్లాడుతూ గ్రామ ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించాలని లక్ష్యంతో ఈ పనులను చేపట్టినట్లు తెలిపారు గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకుంటూ ఎమ్మెల్యే సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామని పేర్కొన్నారు. ఇట్టి పనులను వర్షాకాలం ఉంది కాబట్టి త్వరలోనే ముగించాలని రైతులకు ఇబ్బంది కలగకుండా పానాది పనులను వెంటనే పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను కోరడమైనది. గ్రామ ప్రజల సహకారంతో అన్ని పనులను నాణ్యతతో పూర్తిచేసి గ్రామాన్ని ఆదర్శ గ్రామం తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి నియోజకవర్గం కొడంగల్‌లో కర్ణాటక ఓటర్లు

## సెడం నియోజకవర్గం నుంచి 11 వేల మంది కొడంగల్ లో ఓటర్లుగా ఉన్నారు

## కొడంగల్ లో 22 వేల డూప్లికేట్ ఓట్లు ఉంటే, 11 వేలు కర్ణాటక ఓటర్లు ఉన్నారు.

## సరిగ్గా అంతే మార్జిన్ తో ఆయన గెలిచారు. అంటే సీఎంకు ఈసీ ఫేవర్ చేసిందా?

## వన్ నేషన్, వన్ ఎలక్షన్, వన్ ఓటు అనే విధానం ఉండాలి

## తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత

**హైదరాబాద్ :** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) పై మాకు చాలా అనుమానాలున్నాయి. సాధారణంగా ఎస్ఐఆర్ కు రిఫరెన్స్ ను ఈ ఏడాది జనవరి ఒకటో తేదీ నుంచి తీసుకోవాలి. కానీ 2025 జనవరి నుంచి వీళ్లు ఎస్ఐఆర్ కు రిఫరెన్స్ పాయింట్ తీసుకుంటున్నారు. ఏటా నిర్వహించే ఎస్ఎస్ఆర్ రిఫరెన్స్ పాయింట్ అయిన జనవరి 1 వ తేదీనే తీసుకోవాలి. కానీ అలా కాకుండా గతేడాది జనవరి 1 తేదీని ఎస్ఐఆర్ కు రిఫరెన్స్ పాయింట్ చేశారు. ఐతే మా భోదన్ లో పరిస్థితి ఎలా ఉందని తెలుసుకుంటే అక్కడ 7 వేలకు పైగా ఓట్లను తీసేశారని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు. వాళ్లు షిఫ్ట్ అయ్యారా, చనిపోయారా? డూప్లికేషన్ ఓట్ల అనేది ఈసీ చెప్పటం లేదు. జనవరి 1, 2025 నుంచి ఇప్పటి వరకు ఏడాదిన్నరలో ఒక్క భోదన్ నియోజకవర్గంలో 7 వేల ఓట్లు డిలీట్ అయ్యాయి. ఈ 7 వేల ఓట్లకు సంబంధించి స్పష్టమైన క్లారిటీ ఇవ్వాలని మేము ఈసీ ని కోరుతున్నాం. సినిమా యాక్టర్ ప్రకాష్ రాజ్ కి మూడు రాష్ట్రాల్లో ఓటు ఉందని చెబుతున్నారు. ఆ ఓట్లను తొలగించేందుకు ఏడు ఏళ్లు పడితే భోదన్ లో మాత్రం ఏడాదిన్నరలో 7 వేల ఓట్లు తొలగించారు. ఒక నియోజకవర్గంలో 2 శాతం కన్నా ఎక్కువ ఓట్లను తొలగించాల్సి వస్తే తొలిగించే ప్రతి ఓటరుకు మూడుసార్లు నోటీసులు ఇవ్వాలని ఈసీ నిబంధన ఉంది. కానీ ఆ విధంగా ఎవరికీ నోటీసు ఇవ్వలేదు. ఇస్తే ఈసీ దీని గురించి స్పష్టమైన సమాచారం ఇవ్వాలి. మా భోదన్ లో 7 వేల ఓట్లు తొలగించటంతో మేము మిగతా నియోజకవర్గాల్లో అలాగే జరిగిందా అన్న అనుమానంతో కొడంగల్ లో చెక్ చేశాం. అక్కడ కేవలం 808 ఓట్లు మాత్రమే డిలీట్ చేశారు. భోదన్ లో ఏడు వేలు ఎలా? కొడంగల్ లో 8 వందలు మాత్రమే ఎలా? కొడంగల్ లో దాదాపు 22, 433 డూప్లికేట్ ఓట్లు కూడా ఉన్నాయి. అందులో దాదాపు వెయ్యి వరకు మేము ప్రింట్ తీశాం. 2018 లో కొడంగల్ ఉన్న ఓట్ల సంఖ్యతో పోల్చుకుంటే 2023 నాటికి దాదాపు 30 వేల ఓట్లు పెరిగాయి. పైగా కొడంగల్ కు పక్కనే ఉన్న కర్ణాటకలోని సెడం అనే నియోజకవర్గం నుంచి 11 వేల మంది ఓటర్లు కొడంగల్ లో ఉన్నారు. సెడంలోనూ కొడంగల్ లోనూ 11 వేల మంది ఓటర్లు ఎలా ఉంటారని ప్రశ్నించారు.




కొడంగల్ లో ఉన్న డూప్లికేషన్, అదే విధంగా సెడం కు సంబంధించిన 11 వేల ఓట్లు కలిపితే 33 వేల ఓట్లు అవుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ లో దాదాపు 33 వేల ఓట్ల మెజార్టీతోనే గెలిచారు. అంటే డూప్లికేట్, అక్రమంగా రిజిస్టర్ చేసుకున్న ఓట్లతో గెలుపు, ఓటములు నిర్ణయించబడుతున్నాయి. దీన్ని బట్టి చూస్తే ఎన్నికల సంఘం ముఖ్యమంత్రికి ఏమైనా ఫేవర్ చేసిందా అనే అనుమానం వస్తోంది. రాష్ట్రంలోని రెండు నియోజకవర్గాల్లోనే ఇలా ఉంటే మిగతా నియోజకవర్గాల్లో పరిస్థితి ఏంటీ?కర్ణాటక నుంచి తెలంగాణకు డబ్బులు మాత్రమే కాదు. ఓట్లు కూడా ట్రాన్స్ ఫర్ అయ్యాయా? కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మన దేశంలో వేరే దేశంలో వాళ్లకు ఓట్లు ఉండవద్దని అంటున్నారు. దానికి మేము అంగీకరిస్తాం. కానీ ఒక రాష్ట్రంలో ఓటు ఉన్న వాళ్లకు మరొక రాష్ట్రంలో ఉండవచ్చా? మీరు ఒక రాష్ట్రంలో వేరే దేశ పౌరుడి ఓటు తొలగిస్తే వాళ్లు మరొక రాష్ట్రానికి వచ్చి నమోదు చేసుకోరా? అసలు ఇంటర్ స్టేట్ లో ఓట్ల డూప్లికేషన్ ను ఏరివేసేందుకు ఈసీ దగ్గర మెకనిజమే లేదు. అలాంటప్పుడు 14 వందల కోట్లు పెట్టి ఎస్ఐఆర్ చేయటం వల్ల ప్రయోజనం ఏంటీ? ఈ ఎస్ఐఆర్ ద్వారా దేశంలో డూప్లికేషన్ ఓట్లు ఉండకుండా ఫ్రీ అండ్ ఫెయిర్ ఎలక్షన్ నిర్వహించే పరిస్థితి రావాలి. వన్ నేషన్, వన్ ఎలక్షన్, వన్ ఓటు అనే పరిస్థితి ఉండాలి. కచ్చితంగా ఇంటర్ స్టేట్ మైగ్రేషన్, డూప్లికేషన్ అంశంపై దృష్టి పెట్టాలి. అదే విధంగా దేశంలో ఉండే సంచార జాతుల వాళ్లకు ఏ విధంగా ఓటు ఇస్తారో చెప్పాలి? క ఇంట్లో ఉండే వాళ్లందరికీ ఒకే బూత్ లో ఓటు ఉండేలా చర్యలు తీసుకోవాలి. ఎస్ఐఆర్ ద్వారా ఇంటర్ స్టేట్ డూప్లికేషన్ ఓట్లను కూడా కట్ చేయాలి. లేదంటే ఎస్ఐఆర్ కు అర్థం ఉండదు. ఎస్ఐఆర్ అనేది పర్మినెంట్ సొల్యూషన్ గా ఉండాలని మేము కోరుతున్నాం. మాలాంటి కొత్త పార్టీకి ఇది చాలా ఇంపార్టెంట్. కచ్చితంగా ఫెయిర్ గా ఎన్నికల జాబితా సిద్ధం చేయాలని ఈసీని కోరుతున్నాం. మేము లేవనెత్తిన ప్రశ్నలన్నింటికీ ఈసీ

# మన వరంగల్ వసీ మహేష్ దీక్షిత్ కొత్త ఐబీ చీఫ్

**వరంగల్ :** దేశ రక్షణ, అంతర్గత భద్రతకు సంబంధించిన అత్యంత కీలకమైన నిఘా విభాగం ఇంటెలిజెన్స్ బ్యూరో సరికొత్త బాస్‌ను కేంద్రం నియమించింది. భారత ప్రభుత్వ అత్యున్నత నియామకాల కమిటీ దేశ రక్షణ రంగంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ పోస్టుకు తెలంగాణ కేడర్‌కు చెందిన సీనియర్ ఐపీఎస్ అధికారి డాక్టర్ మహేష్ దీక్షిత్‌ను నియమించింది. దేశవ్యాప్తంగా ఉన్న అంతర్గత భద్రతా సవాళ్లు, సరిహద్దు ఉగ్రవాదం, సైబర్ దాడుల ముప్పు పెరిగిపోతున్న వేళ.. ప్రధాని నరేంద్ర మోదీ, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ టీమ్ ఈ వ్యూహాత్మక ఎంపిక చేసింది. ఈ నియామకంతో తెలుగు రాష్ట్రాలకు, ముఖ్యంగా తెలంగాణ ఐపీఎస్ కేడర్‌కు జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం దక్కినట్లయింది. క్షేత్రస్థాయిలో నిఘా ఆపరేషన్లు అత్యంత విజయవంతంగా నిర్వహించిన ట్రాక్ రికార్డ్ మహేష్ దీక్షిత్‌కు ఉంది. గతంలో దేశంలోనే అత్యంత సున్నితమైన ప్రాంతమైన జమ్మూ కాశ్మీర్‌లో ఆయన చేసిన కౌంటర్-ఇంటెలిజెన్స్ ఆపరేషన్స్ కేంద్ర ప్రభుత్వ పెద్దల ప్రశంసలు అందుకున్నాయి. షాడో ఆఫీసర్‌గా, టెక్-సావీ నిఘా నిపుణుడిగా పేరు తెచ్చుకున్న ఒక తెలుగు కేడర్ అధికారి.. దేశ రక్షణ వ్యవస్థకు గుండెకాయ లాంటి ఐబీకి చీఫ్ అయ్యారు. నూతన ఐబీ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించబోతున్న డాక్టర్ మహేష్ దీక్షిత్ 1993 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కేడర్‌లో తన ప్రస్థానాన్ని ప్రారంభించిన ఆయన.. రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణ కేడర్ కిందకు వచ్చారు. పోలీస్ సర్వీస్‌లో జాయిన్ అయిన మొదటి రోజు నుంచే టఫ్ ఆఫీసర్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు. క్షేత్రస్థాయిలో లా అండ్ ఆర్డర్ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడమే కాకుండా, తెరవెనుక జరిగే నేరాలను, దేశద్రోహ వ్యూహాలను ముందే పసిగట్టే ఇంటెలిజెన్స్ బ్రెయిన్ ఆయన సొంతం. కేంద్ర ప్రభుత్వ డెప్యుటేషన్‌పై ఇంటెలిజెన్స్ బ్యూరోలో అడుగుపెట్టిన తర్వాత మహేష్ దీక్షిత్ కెరీర్ గ్రాఫ్ వేగంగా పెరిగింది. ఐబీలో జాయింట్ డైరెక్టర్‌గా, అదనపు డైరెక్టర్‌గా అత్యంత కీలకమైన విభాగాలను ఆయన పర్యవేక్షించారు. 2024 సెప్టెంబర్‌లో కేంద్ర ప్రభుత్వం ఆయనను ఇన్-సిటు ప్రాతిపదికన స్పెషల్ డైరెక్టర్ గా పదోన్నతి కల్పించింది. నిఘా రంగంలో దశాబ్దాల అనుభవం, క్లిష్టమైన కేసులను ఛేదించడంలో ఆయన చూపిన చొరవను గుర్తించి, ప్రస్తుత ఐబీ డైరెక్టర్ పదవీకాలం ముగిసిన తరుణంలో కేంద్రం ఆయనకు దేశ నిఘా పగ్గాలను అప్పగించింది. మహేష్ దీక్షిత్ కెరీర్‌లో జమ్మూ కశ్మీర్‌లో చేసిన సేవలే కీలకంగా మారాయి. కశ్మీర్ లోయలో




ఉగ్రవాదం, సరిహద్దు దాటి వచ్చే చొరబాట్లు, లోకల్ స్లీపర్ సెల్స్ నెట్‌వర్క్ ఉధృతంగా ఉన్న సమయంలో ఆయన అక్కడ ఇంటెలిజెన్స్ విభాగంలో కీలక బాధ్యతలు నిర్వర్తించారు. టెర్రర్ ఫండింగ్ మూలాలను దెబ్బతీయడం, సరిహద్దు అవతలి నుంచి వచ్చే కోడెడ్ మెసేజ్‌లను డీకోడ్ చేయడం ద్వారా ఎన్నో భారీ ఉగ్రదాడులను ముందే భగ్నం చేయడంలో ఆయనది కీలక పాత్ర. ఆయన కాశ్మీర్‌లో ఉన్నప్పుడు సృష్టించిన హ్యూమన్ ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్ నేటికీ నిఘా వర్గాలలో ఒక కేస్ స్టడీగా చెబుతుంటారు. లోకల్ ఇన్ ఫార్మర్ల ద్వారా సమాచారాన్ని సేకరించడంలో, టెక్నాలజీ ఆధారిత సర్వైలెన్స్‌ను సమన్వయం చేయడంలో మాస్టర్‌మైండ్‌గా నిలిచారు. కాశ్మీర్ ఆపరేషన్లలో చూపిన ఈ అసాధారణ ప్రతిభే ఆయనను ఢిల్లీలోని నార్త్ బ్లాక్ పెద్దలకు అత్యంత నమ్మకస్తుడైన ఆఫీసర్‌గా మార్చింది. ఆ తర్వాత దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో అంతర్గత నిఘా గ్రిడ్‌ను బలోపేతం చేయడంలో విశేష కృషి చేశారు. భారతదేశంలో ఇంటెలిజెన్స్ బ్యూరో అనేది దేశ అంతర్గత భద్రతను కాపాడే అత్యున్నత రహస్య నిఘా సంస్థ. విదేశీ నిఘా కోసం రా పనిచేస్తుంటే, దేశ సరిహద్దుల లోపల జరిగే విద్రోహ చర్యలు, తీవ్రవాదం, నక్సలిజం, అంతర్గత కల్లోలాలను అణచివేయడానికి ఐబీ శ్రమిస్తుంది. అటువంటి సంస్థకు డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టడం అంటే ముళ్ల కిరీటాన్ని ధరించడమే. ప్రస్తుత డిజిటల్ యుగంలో నూతన ఐబీ చీఫ్ మహేష్ దీక్షిత్ ముందు చాంతాడంత సవాళ్లు ఉన్నాయి. సైబర్ వార్‌ఫేర్, డిజిటల్ దాడులు, ప్రభుత్వ డేటా హ్యాకింగ్ ప్రయత్నాలు, డీప్‌ఫేక్, సోషల్ మీడియా ప్రొపగాండాకు బ్రేక్ వేయడం. దేశంలోని ప్రధాన నగరాల్లోని స్లీపర్ సెల్స్ కదలికలపై డేగకన్ను వేసి ఉంచడం ఇవన్నీ నియంత్రించడం ఆయన ముందు ఉన్న సవాళ్లు. రాబోయే రోజుల్లో దేశీయంగా, అంతర్జాతీయంగా ఎదురయ్యే సరికొత్త భద్రతా సవాళ్లను ఎదుర్కోవడానికి ఒక డైనమిక్, యాక్షన్-ఓరియెంటెడ్ ఆఫీసర్ అవసరమని భావించే మహేష్ దీక్షిత్‌ను ఎంపిక చేశారు. ప్రస్తుతం పొరుగు దేశాలలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు, సరిహద్దుల్లో ఉద్రిక్తతల వల్ల దేశంలో అంతర్గత శాంతిభద్రతలు అత్యంత ముఖ్యం. ఏ చిన్న ఇంటెలిజెన్స్ వైఫల్యం జరిగినా అది దేశ ప్రతిష్టకు భంగం కలిగిస్తుంది. అందుకే, దేశంలోని ప్రతి అంగుళంపై అవగాహన ఉన్న, ముఖ్యంగా కాశ్మీర్ వంటి కఠిన ప్రాంతాల్లో ఉగ్రవాద నెట్‌వర్క్‌ను కూకటివేళ్లతో పాతరేసిన అనుభవం ఉన్న దీక్షిత్ అయితేనే ఈ పదవికి నూటికి నూరుపాళ్లు న్యాయం చేయగలరని కేంద్రం గట్టిగా విశ్వసించింది.

# విలియామూన్ ఆస్తులు ఎవరి సొత్తు కాదు

-అనవసరంగా రాద్ధాంతం చేయలనుకుంటే ఊరుకోము

-ప్రభుత్వ అనుమతులతోనే ప్రహరీ నిర్మిస్తాం

-తాండూర్ మెథడిస్ట్ సెంట్రల్ చర్చి డిఎస్ కోట్రిక జనార్ధన్



**తాండూరు జూన్ 29 ప్రజా జ్యోతి :-** తాండూరు పట్టణ శివారులోని విలియమూన్ పాఠశాల ప్రాంగణానికి చెందిన భూములు ఎవరి సొత్తు కాదని అనవసరంగా రాద్ధాంతం చేసుకోవడానికి ప్రయత్నిస్తే ఇబ్బందులకు గురికాక తప్పదని తాండూరు మెథడిస్ట్ సెంట్రల్ చర్చి డిఎస్ కోట్రిక జనార్ధన్ హెచ్చరించారు. ఎన్నో దశబ్దాలుగా విలియ మూన్ ఆస్తులు (భూములు )మా స్వాధీనంలోనే ఉన్నాయని అనవసరంగా అడ్డుకునేందుకు ప్రయత్నం చేయడం నేరంగా భావిస్తున్నామని చెప్పారు. ఇప్పటివరకు ఉన్న ఖాళీ స్థలాన్ని రక్షణార్థం పెద్దలు బిషప్ సూచనల మేరకు పాఠశాల ప్రాంగణానికి ప్రహరీ నిర్మించాలని తలపెట్టినట్లు చెప్పారు. దీనికి ప్రభుత్వ అనుమతులు తీసుకోవడంతో పాటు ఎవరికి ఇబ్బంది కలిగించేలా కాకుండా మా స్థలంలో మేము ప్రహరీ గోడ నిర్మిస్తామని చెప్పారు. ఎవరో చెప్పిన మాటలు విని అడ్డుకునే ప్రయత్నం చేస్తే ఎవరు భయపడే విధంగా లేరని హెచ్చరించారు. చట్టానికి లోబడి న్యాయానికి కట్టుబడి ఉండే రకం మా క్రైస్తవ సమాజం అని చెప్పారు. ఎప్పుడు కూడా ఏది తలపెట్టిన పెద్దల సూచనల మేరకే కొనసాగిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ చర్చి కమిటీ సభ్యులతో పాటు, పలు గ్రామాలకు చెందిన సంఘ పెద్దలు పాస్టర్లు తదితరులు ఉన్నారు.

# నూతన రైతు పట్టాదారు పాసుబుక్ సోదరులకు శుభవార్త

మండల వ్యవసాయ అధికారి అనిత



**బషీరాబాద్ జూన్ 29** ప్రజాజ్యోతి బషీరాబాద్ మండలం రైతు సోదరులకు ముఖ్య గమనిక (శుభవార్త) బషీరాబాద్ వ్యవసాయ అధికారి అనిత ఒక ప్రకటనలో మాట్లాడుతూ రైతులకు శుభవార్త అది ఏమనగా 15.06. 2026 కొత్తగా పాస్ బుక్కులు వచ్చిన వారికి రైతు భరోసా కు అప్లై చేసుకోవడానికి చివరి తేదీ 5 .7.2026 ఈ తేదీలో అప్లై చేసుకోవడానికి పట్టా పాస్ బుక్కు, ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్, రైతు భరోసా దరఖాస్తు ఫారం నింపి మీ గ్రామాల్లో ఉన్న ఏఈఓ లకు అందజేయాలనీ, వ్యవసాయ అధికారి (ఎంఏఓ) కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తమ గ్రామంలో సర్పంచులు, వార్డ్ మెంబర్స్ రైతులకు చెప్పాలని మండల వ్యవసాయ అధికారి తెలిపారు.

# ఎద్దుల బండ్ల ఊరేగింపుతో ఘనంగా ఏరువాక పౌర్ణమి వేడుకలు





**మోమిన్ పేట్ జూలై 29 ( ప్రజా జ్యోతి)** ఏరువాక పౌర్ణమి పండుగ సందర్భంగా సోమవారం కొత్త కొల్కుంద గ్రామంలో సంప్రదాయబద్ధంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. రైతు సంస్కృతికి ప్రతీకగా నిలిచే ఈ పండుగను గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమాన్ని లింగంపల్లి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. అలంకరించిన ఎద్దుల బండ్లతో గ్రామంలో ప్రత్యేక ఊరేగింపు చేపట్టి, గ్రామంలోని హనుమాన్ మందిరం, దుర్గామాత ఆలయం, అలాగే భవాని మాత చెట్టు చుట్టూ ప్రదక్షిణలు చేశారు. రైతులకు మంచి వర్షాలు కురిసి, పంటలు సమృద్ధిగా పండాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. చిన్నారులు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని సంప్రదాయ సంస్కృతిని ప్రతిబింబించేలా వేడుకలను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో గొల్ల గోపాల్, గందె బసప్ప, తప్ప జమీరుద్దీన్, గొల్ల పెంటయ్య, గుడిపల్లి తాజుద్దీన్ తదితరులు పాల్గొని పండుగ శోభను మరింత పెంచారు. "ఏరువాక పౌర్ణమి రైతు జీవన విధానానికి ప్రతీక. ఇలాంటి సంప్రదాయాలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత" అని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. గ్రామస్తుల ఐక్యత, సాంప్రదాయాల పట్ల ఉన్న గౌరవానికి ఈ వేడుకలు నిదర్శనంగా నిలిచాయి.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com